ANDHRA JYOTI, Vijayawada Regd. No. 373 ఉదయం ★★ Telephone: 1343

చందారేట్లు

	ఏజెంటు ద్వారా రు. న. పై	పోస్టు ద్వారా రు. న. పై
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రెసెస్ బ్లాకులు
అటోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసియివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

120531

సంపుటి 4 :: సంచిక 356 | విజయవాడ, జూన్ 29, 1964 సోమవారం | 6 పేజీలు :: 8 పైసలు

ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి క్రమంగా స్వస్థత

అయితే ఇంకా విశ్రాంతి అవసరమని డాక్టర్ల సలహా

లండన్ ప్రయాణంలో మార్పు వుండదని శ్రీ టి. టి. కె. ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 28—

ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి క్రమంగా స్వస్థత చేకూరుతున్నట్టు నే డిక్కడ అధికార రీత్యా ప్రకటించారు. అయితే ఆయన ఇంకా విశ్రాంతి తీసుకొనవలసిన అవసరం వున్నదని డాక్టర్లు సలహా నిచ్చారు.

ఆయన పెంపరేచర్ దాదాపు సాధారణ స్థాయికి వచ్చినట్టు నేటి ఉదయం తెలియవచ్చినది. నిన్న రాత్రి బాగా నిద్ర పట్టినది.

నేటి ఉదయం కేంద్ర హోమ్ మంత్రి శ్రీ నందా, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి ఆరోగ్య శాఖామంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్, శ్రీ మొరార్జీదేశాయ్, అనేక మంది కేంద్రమంత్రులు ప్రధాని నివాస గృహానికి వెళ్ళి ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకొన్నారు.

కేంద్ర ఆర్థికమంత్రి నిన్న ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకున్నప్పుడు రేపుసోమవారం నాడు మనం మాట్లాడుకుందాం" అని అన్నారని తెలియవచ్చినది.

శ్రీ టి. టి. కృష్ణమాచారి పత్రికలవారితో మాట్లాడుతూ "కామన్ వెల్త్ ప్రధానులసభలో పాల్గొనడానికి ఆయన లండన్ వెళ్ళగలరని తాము ఇంకా విశ్వసిస్తున్నాం"అని అన్నారు.

వచ్చేనెల అయిదవ తేదీన ప్రధాని శాస్త్రి లండన్ బయలుదేరి వెళ్ళవలసి వున్నది.

నేటి మధ్యాహ్నం ఇక్కడ విడుదల చేసిన అధికార బులెటిన్‌లో ఇలా పేర్కొన్నారు: "ప్రధాని ఆరోగ్య పరిస్థితి క్రమంగా స్థిరమైన అభివృద్ధి జెందుతున్నది. గతరాత్రి ఆయన బాగా నిద్రపోయారు. ఆయన పెంపరేచర్ తగ్గుముఖం పట్టింది. నేటి ఉదయం ఆయన ఎంతో ఉత్సాహంగా వున్నారు.

"ఆయన ఆరోగ్య పరిస్థితి పట్ల డాక్టర్లు ఎంతో సంతృప్తి వెల్లడిస్తున్నారు. అయితే ఆయన ఇంకా పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని, తన ను చూడడానికి వచ్చేవారితో మాట్లాడకూడదని డాక్టర్లు పట్టుబడుతున్నారు"

కామన్వెల్త్ సభ: శ్రీ శాస్త్రి హాజరుకాకపోవచ్చునని టోరీ వర్గాల అభిప్రాయం

లండన్, జూన్ 28—భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అస్వస్థత కారణంగా కామన్‌వెల్త్ మహాసభకు హాజరు కాలేకపోవచ్చునని టోరీ పత్రిక "సన్‌డే టెలిగ్రాఫ్" నే డుపేర్కొన్నది.

మన ప్రెసిడెంట్ క్వామెన్ క్రుమా కూడా జూలై ఎనిమిదవ తేదీన ఇక్కడ ప్రారంభమయ్యే కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశానికి హాజరు కాకపోవచ్చునని మనకై కమిషన్ ప్రతినిధి చెప్పినట్టు "సన్‌డే టెలిగ్రాఫ్'' నేడు ప్రకటించింది.

మన అధికారి ఈ క్రిందివిధంగా చెప్పినట్టు ఆ పత్రిక ప్రకటించింది:

"కామన్‌వెల్త్ మహాసభలో అంతగా ముఖ్యమైన కార్యక్రమం ఏదీ ప్రస్తావనకు రాబోదని ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా అభిప్రాయపడుతున్నారు. దక్షిణ రోడీషియాలో అధ్వాన్న పరిస్థితిని గురించి స్వేచ్ఛగా చర్చ జరగకుండా నిరోధించడానికి ప్రయత్నాలు జరగగలవని కూడా గుర్తించబడింది.

"అందువల్ల మన ప్రెసిడెంట్ ఈ సమావేశానికి హాజరు కాకపోవచ్చునని తోస్తున్నది."

"పాత పాట: సరికొత్త రాగం"

బొంబాయి, జూన్ 28—నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వంతో సహకరించగలమని అహారధాన్యాల వర్తకులు ఇచ్చిన హామీ "పాత పాట" కాదా అని అడిగిన పత్రికా విలేకరితో కేంద్ర ఆహారశాఖా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అంగీకారం తెలిపారు.

"అది పాత పాటే కాని సరికొత్త రాగంలో వుంది" అని ఆయన దళారీగా అన్నారు. "భవిష్యత్తులో కొత్త రాగం అని పిలుద్దాం" అని అన్నాడు.

దిగుమతి చేసుకొంటున్న ఆహార ధాన్యాలవల్ల బొంబాయి రేవులో ఏర్పడిన రద్దీని గురించి కార్మిక, వాణిజ్య ప్రతినిధులతో చర్చలు జరిపిన పిదప శ్రీ సుబ్రహ్మణ్యం ఆ సమస్యను పరిష్కరించడానికి కొన్ని నిర్ణయాలను ప్రకటిస్తూ ఈ విషయం ప్రస్తావించాడు.

నెహ్రూ స్మారకనిధి

న్యూఢిల్లీ, జూన్ 28— జవహర్‌లాల్ నెహ్రూ స్మారక నిధికి ప్రెస్ అసోసియేషన్ నుంచి 1001 రూపాయలకు చెక్కును రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు స్వీకరించారు.

ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సి. ఎస్. చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు నేటి ఉదయం రాష్ట్రపతి భవనానికి వెళ్ళి చెక్కును బహూకరించారు.

శ్రీనగర్‌లో శాంతి భద్రతలకు గట్టి చర్యలు

శ్రీనగర్, జూన్ 28—ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యకర్తలకు, మౌల్వీఫరూక్ అనుయాయులకు ఈనెల 26వ తేదీ రాత్రి జరిగిన సంఘర్షణలో డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్, అయిదుగురు పోలీసులు గాయపడ్డారు.

27వ తేదీ సాయంత్రం పై ఇరువర్గాలవారు ఒకరిపైమరొకరు రాళ్లు విసురుకున్నారు. ఈ సంఘర్షణలవల్ల ఉభయ పక్షాలకు చెందినవారు గాయపడ్డారు.

నగరంలో 144వ సెక్షన్ జారీ

నగరంలో శాంతిభద్రతలను కాపాడే నిమిత్తం ఈనెల 22వ తేదీనుంచి 144 సెక్షన్ ప్రవేశపెట్టారు.

నగరంలో కొట్లాటలు జరగకుండా కొన్ని కేంద్రాలలో పోలీసుల గస్తీ ఏర్పాటు చేశారు.

సింకియాంగ్‌లో అరాజక స్థితి

న్యూఢిల్లీ, జూన్ 28—సింకియాంగ్‌లోని అరాజక పరిస్థితి వల్ల, సోవియట్ రష్యాకు ప్రజలు వలసపోవడం వల్ల ఆందోళన చెంది పెకింగ్ ప్రభుత్వం షాంఘై నుంచి యువకులను అక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకొనడానికి పంపుతున్నది.

షాంఘై నుంచి దాదాపు 1,00,000 మంది యువకులు సింకియాంగ్‌కు తరలించబడగలరని స్థానిక పత్రికలలో వార్తలు వెలువడినవి. వీరిని సెప్టెంబర్‌మధ్య నాటికి సింకియాంగ్ పంపుతారు. షాంఘైనుంచి సింకియాంగ్‌కు 2,000 మైళ్ళ దూరం. మొదటి జట్టు ఇప్పటికప్పుడే ప్రత్యేక రైళ్ళలో వెళ్ళారు.

సింకియాంగ్‌లో జనాభా చాలా తక్కువ. స్థానిక తెగలలో రైనావారిపట్ల అసంతృప్తి వున్నది.

మైసూరు అసెంబ్లీలో జూన్ 25 వ తేదీన పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ మాట్లాడుతూ, 1924 నాటి ఒప్పందం ప్రకారం కావేరీ నదీజలాలలో తనకురావలసిన వాటాకంటె ఎక్కువ నీటిని మద్రాసు ప్రభుత్వం పనియోగించిందో లేదో చెప్పడం కష్టమని పేర్కొన్నారని బెంగుళూరు వార్త.

అస్సాం శాసనసభలో పి. ఎస్. పి. సభ్యులు

కాంగ్రెసులో చేరికకు అయిదుగురి నిర్ణయం

గౌహతి, జూన్ 28—

అస్సాం శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ లక్ష్మీప్రసాద్ గోస్వామితో సహా ప్రజాసోషలిస్టు పార్టీకి చెందిన అయిదుగురు శాసనసభ్యులు జులై 15 వ తేదీలోగా కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయించారు.

అస్సాం శాసనసభలో ప్రజాసోషలిస్టు పార్టీకి చెందినవారు అయిదుగురు సభ్యులు వున్నారు. అందులో అయిదుగురు కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయించారు. అస్సాం రాష్ట్ర పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీహరీశ్వర్‌ప్రసాద్ గోస్వామి నాయకత్వాన ముగ్గురు మాజీ శాసనసభ్యులు కూడా జులై 15 వ తేదీ లోగా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి నిర్ణయించారు.

అస్సాం పి.ఎస్.పి. అధ్యక్షుని నివాసంలో మొన్న జరిగిన సమావేశంలో పై నిర్ణయాలు తీసుకున్నారు.

శ్రీ హరీశ్వర్ గోస్వామి నిన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, దేశంలోని ప్రజాస్వామ్య సోషలిస్టు శక్తులను పటిష్ఠం చేయడానికి కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయం తీసుకొన్నట్టు చెప్పారు.

కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయించుకొన్న పి. ఎస్. పి కి చెందిన శాసనసభ్యులు పేర్లు: శ్రీయుతులు ఎల్. పి. గోస్వామి, మధుసూదన్‌దాస్, తాజుద్దీన్ అహమ్మద్, హోమేశ్వర్‌దేవ్‌చౌధురీ, రామ్‌ప్రసాద్‌దాస్‌గారలు. మాజీ శాసన సభ్యులు (పి. ఎస్. పి.) శ్రీ బిరేన్ దాస్, శ్రీ విశ్వనాథ్ ఉపాధ్యాయగార్లు కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయించారు.

జోర్హాట్‌కు చెందిన పార్లమెంట్ సభ్యుడు శ్రీ రాజేన్ బొరా కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయించుకొన్నట్టు కోగద ప్రకటించారు.

ఈ నిర్ణయాన్ననుసరించి 50 మంది ప్రముఖ కార్యకర్తలతో సహా 600 మంది వరకు పి. ఎస్. పి సభ్యులు కాంగ్రెస్‌లో చేరతారని శ్రీ హరీశ్వర్ గోస్వామి చెప్పారు.

అస్సాం శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎల్. పి. గోస్వామి సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యదర్శికి వ్రాసిన లేఖలో శ్రీ అశోక మెహతా దేశంలోని సోషలిస్టులకు సమయోచితమయిన నాయకత్వం వహించినందుకు అభినందించారు. అభివృద్ధి నిరోధక, ప్రతీప శక్తులను ప్రతిఘటించడానికి శ్రీ అశోక మెహతా సమయోచితమయిన చర్య తీసుకొన్నారని అస్సాం పి. ఎస్. పి. నాయకుడు ప్రశంసించారు.

యు. పి. లో పి. ఎస్. పి., సోషలిస్టుపార్టీల విలీనీకరణ

లక్నో, జూన్ 28—ఉత్తరప్రదేశ్ సోషలిస్టు, ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గాల సమావేశాలు నిన్న ఇక్కడ విడివిడిగా జరిగాయి. రెండు సమావేశాలలో సంయుక్త సోషలిస్టు పార్టీ అడ్‌హాక్ కమిటీకి సభ్యులు ఎన్నికయినారు. సోషలిస్టుపార్టీ తరపున 13 మంది, పి. ఎస్. పి. నుంచి 12 మందిని అడ్‌హాక్ కమిటీకి ఎన్నుకొన్నారు.

బీహార్‌లో విలీనీకరణ

బిహార్ రాష్ట్ర ప్రజాసోషలిస్టు, సోషలిస్టు పార్టీలు నిన్న పాట్నాలో సమావేశమై సంయుక్త సోషలిస్టుపార్టీగా విలీనమయినాయి.

రాష్ట్ర అడ్‌హాక్ కమిటీలో రెండు పార్టీల తరపున 14 మంది వంతున సభ్యులు వుండడానికి ఉభయపార్టీల ప్రతినిధులు అంగీకరించినట్టు తెలుస్తున్నది.

శ్రీయుతులు బసవన్‌సింగ్ (ఎం.ఎల్.సి.) సురజ్ నారాయణ్ సింగ్ (ఎం. ఎల్. ఎ) శరీర్ కుమార్ (ఎం. పి.) గార్లు పి.ఎస్.పి. తరపున, శ్రీయుతులు భోలా ప్రసాద్‌సింగ్ (ఎం. ఎల్. సి.) రామ సేవక్ సింగ్ (ఎం. ఎల్. ఎ.) భూపేంద్ర మండల్ (ఎం. పి.) సోషలిస్టుపార్టీ ప్రతినిధులుగాను పాల్గొన్నారు.

ఆహారోత్పత్తి పెంపుదలకు చర్యలు

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

బొంబాయి, జూన్ 28—ఆహారోత్పత్తి పెంపుదలకు ప్రభుత్వం తలపెట్టిన దీర్ఘకాలిక చర్యల వివరాలను కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ వివరించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, రాష్ట్రాలవారీగా ఆహార ధాన్యాలకు గరిష్ఠ ధరలు నిర్ణయించాలన్నది ముఖ్యమైన నిర్ణయాలలో ఒకటని చెప్పారు.

నిర్ణయించిన ధరకంటె ఎక్కువ ధరకు ఏ వర్తకుడైన ఆహార ధాన్యాలను విక్రయించినట్టయితే అతనిపై దేశ రక్షణ నిబంధనల ననుసరించి కఠిన చర్యలు తీసుకొనబడగలవని ఆయన తెలిపారు.

దీనివల్ల వ్యవసాయదారునికి అతని ఉత్పత్తికి సక్రమమైన ధర లభించి, అతనికి ప్రోత్సాహం లభించగలదని ఆయన నివరించారు.

ప్యాకేజీ కార్యక్రమం క్రింద దేశంలోని వివిధ జిల్లాలలోని మరి 73 ప్రాంతాలలో సాంద్ర వ్యవసాయాన్ని చేపట్టాలని నిశ్చయించడం జరిగినట్టు కూడా ఆయన తెలిపారు.

ఈ పథకం కింద ఎగుమతుల సమ్మేళనాలమండాలు, పేటెంటు హక్కుల సమ్మేళనం జరిగే ఈ ప్రాంతాలు సమూహ క్షేత్రాలుగా పనిచేయగలవని ఆయన వివరించారు.

మత్స్య పరిశ్రమ, పశుసంపద, కోళ్ళ పెంపకం అభివృద్ధికి, కూరగాయల ఉత్పత్తికి పెంపుదలకు వివిధ కార్యక్రమాలు అమలు జరుప బడుతున్నవని కూడా ఆయన తెలిపారు.

ప్రెసిడెంట్ బెన్‌బెల్లాతో జాకిర్‌హుస్సేన్ చర్చలు

దక్షిణాఫ్రికాపై ఆర్థిక ఆంక్షలు కట్టుదిట్టంగా అమలుకు ఉభయనాయకుల అంగీకారం

అల్జీర్స్, జూన్ 28—

దక్షిణాఫ్రికాపై సాంఘిక, ఆర్థిక సంబంధమైన ఆంక్షలను మరింత కట్టుదిట్టంగా అమలు జరపాలని నిన్న సాయంకాలం ఇక్కడ గంటసేపు చర్చలుజరిపిన అల్జీరియా ప్రెసిడెంట్ బెన్‌బెల్లా, భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌లు అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

ఉభయ దేశాలనాయకులు కూడా ఆఫ్రో-ఆసియన్ సమైక్యం ప్రాధాన్యాన్ని గురించి పేర్కొన్నారని, పోర్చుగీసు వలస పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్న మొజాంబిక్, అంగోలా ప్రజలపట్ల తమ సానుభూతిని వ్యక్తం చేశారని తెలుస్తున్నది.

అల్జీరియాప్రెసిడెంట్ కార్యాలయంలో నిన్న సాయంకాలం ఈ సమావేశం జరిగింది.

భారతదేశం పట్ల తమ దేశ ప్రజలకు గల ప్రగాఢమైత్రిని ప్రెసిడెంట్ బెన్‌బెల్లా భారత ఉపరాష్ట్రపతికి వ్యక్తం చేశారు.

దేశ స్వాతంత్ర్యం కోసం విశేషత్యాగాల నొనర్చిన అల్జీరియా ప్రజల నాయకుని ముఖాముఖి కలుసుకొనడం తనకు సంతోషంగా వున్నదని ప్రెసిడెంట్ బెన్‌బెల్లాకు భారత ఉపరాష్ట్రపతి తెలియజేశారు.

డాక్టర్ జాకిర్ హుస్సేన్ ప్రెసిడెంట్ బెన్‌బెల్లా కోసం పెక్కు బహూకరణలు తీసుకొని వచ్చారు.

శ్రీ బెన్‌బెల్లా ఎప్పుడు భారత దేశం వచ్చినా ఆహ్వానించడానికి తాము సిద్ధంగా వున్నట్టు డాక్టర్ జాకిర్ హుస్సేన్ తెలియజేశారు.

డాక్టర్ జాకిర్ హుస్సేన్ నిన్న ఉదయం అల్జీరియ విదేశాంగ మంత్రి అబ్దుల్ అజిజ్ బౌటెఫ్లికాతో చర్చలు జరిపారు.

అగ్నేయాసియాలో సమస్యలు, ముఖ్యంగా లావోస్, వియత్నాం సమస్యలను గురించి వారుభయులు చర్చించారు.

ఈ సమస్యలన్నీ శాంతియుతంగా పరిష్కారంకావాలని ఇండియా ఆతురత చెందుతున్నట్టు డాక్టర్ జాకిర్‌హుస్సేన్ పేర్కొనగా అఫ్రికా సమైక్యానికి అవరోధంగా వున్న చిక్కులను గురించి అల్జీర్స్ విదేశాంగ మంత్రి వివరించినట్టు తెలుస్తున్నది.

వలసపాలనకు వ్యతిరేకంగాను, ఇతర ప్రపంచ సమస్యల విషయంలోను ఇండియా అవలంబిస్తున్న వైఖరిని అల్జీరియా విదేశాంగ మంత్రి ప్రశంసించినట్టు అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

జూలై అవసరాల నిమిత్తం బీహార్ రాష్ట్రానికి యాభై వేల టన్నుల గోధుమను కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్టు పాట్నావార్త.

డాక్టర్ జయసూర్య మృతి

హైదరాబాద్, జూన్ 28 — స్వర్గీయ శ్రీమతి సరోజినీ నాయుడు జ్యేష్ఠ కుమారుడు డాక్టర్ ఎన్. ఎం. జయసూర్య నేటి సాయంత్రం ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 65 సంవత్సరాలు.

ఆయన గత రెండు మాసాలుగా అస్వస్థులుగా వుంటున్నారు.

పంజాబ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం సమస్య

శ్రీ కామరాజ్, శ్రీ శాస్త్రి గార్ల నిర్ణయానికి వదిలివేయడానికి సభ్యుల ఆమోదం

కొత్త నాయకుని ఎన్నిక 30 వ తేదీన జరగగలదని శ్రీ స్వర్ణసింగ్ ప్రకటన

చండీఘర్, జూన్ 28—

పంజాబ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యులు నే డిక్కడ సమావేశమై కొత్త నాయకుని నిర్ణయ సమస్యను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి గార్లకు విడిచిపెట్టాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

నాయకత్వానికి అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తిని కనుగొనవలసిందిగా కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం పంపిన కేంద్ర పరిశీలకుల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రధాని ఎట్టి నిర్ణయం చేసినా దానిని హృదయపూర్వకంగా బలపరచగలమని, వారు నిర్ణయించిన వ్యక్తిని బలపరచగలమని పార్టీ సభ్యులు హామీ నిచ్చారు.

కొత్త నాయకుని ఎన్నికకు పంజాబ్ క్రాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం చండీఘర్‌లో జూన్ 30 వ తేదీ సాయంత్రం 3.00 గంటలకుజరుగుతుందని శ్రీ స్వర్ణసింగ్ ప్రకటించారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఏకగ్రీవంగా నేడు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం చేసే నిర్ణయాలు ప్రాతిపదికపై ఈ ఎన్నిక జరుగుతుందని ఆయన అన్నారు.

అధిష్ఠాన వర్గం నిర్ణయం త్వరలో తెలియగలదని ఆయన చెప్పారు. పంజాబ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఇష్టాగోష్ఠి సమావేశమని ఆయన అన్నారు. ఈ సమావేశానికి 103 మంది సభ్యులు హాజరైనారు.

సర్దార్ స్వర్ణసింగ్ నేటి సాయంత్రం ఢిల్లీ వెళ్ళారు.

నిన్న మధ్యాహ్నం తాను ఇక్కడకు వచ్చినప్పటినుంచి తనను కలుసుకొనగోరిన ప్రతి కాంగ్రెస్ శాసన సభ్యునితోను చర్చలు జరిపానని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

వారిలో కొంత మంది తనను ఒకటి కంటె ఎక్కువసార్లు కలుసుకొన్నారని, వారి అభిప్రాయాలను తెలియ జేయడానికి అన్ని వర్గాల వారికి తగిన అవకాశం ఇచ్చానని ఆయన వివరించారు:

తన సంభాషణలు కొందరికి మాత్రమే పరిమితమై లేవని ఆయన అన్నారు.

అందరికీ ఆమోదయోగ్యమైన, కనీసం అత్యధిక సంఖ్యాకులకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనడానికి సాధ్యమైనంత ఉత్తమ మార్గాన్ని కనుగొనడానికి తాను యత్నించానని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

డాక్టర్ భార్గవ కొత్త ప్రకటన

తనను పార్టీ నాయకత్వానికి ఏకగ్రీవంగా ఎన్నుకొంటే పదవిలో వుండడానికి సిద్ధమేనట

చండీఘర్, జూన్ 28—తనను కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న పక్షంలో పంజాబ్ ముఖ్యమంత్రిగా తాను వుండడానికి సిద్ధమేనని డాక్టర్ గోపీచంద్ భార్గవ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఆరోగ్య కారణాల దృష్ట్యా తాను కొత్త మంత్రి వర్గంలో చేరబోనని కొన్ని రోజుల క్రితమే తాను చేసిన ప్రకటన గురించి పత్రికా విలేకరులు గుర్తుచేయగా డాక్టర్ భార్గవ చిరునవ్వు నవ్వి వూరుకున్నారు.

ఒక విలేకరి: ముఖ్యమంత్రి అయిన తర్వాత మీ ఆరోగ్యం బాగుపడినట్టు కనిపిస్తున్నది.

డాక్టర్ భార్గవా: అమాయ పకకండి. (నవ్వు)

వాతావరణం

మద్రాసు, జూన్ 28 — 30 వ తేదీ ఉదయంవరకు వాతావరణ సూచన: కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో స్థానికంగాను, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో చెదురుమదురుగాను కొద్దిపాటి జల్లులు మొదలుకాని ఒకమోస్తరు వర్షం కురవవచ్చు.

హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలు- నూటికి 40 వంతులు పోలింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 28—

హైదరాబాద్, సికిందరాబాద్ జంట నగరాలకు చెందిన అయిదు లక్షల ఓటర్లలలో నూటికి 40 వంతులు నేడు జరిగిన కార్పొరేషన్ ఎన్నికలో పాల్గొన్నట్టు అంచనా.

77 నియోజక వర్గాలలో 88 మంది సభ్యులను నేడు ఎన్నుకొంటారు. కార్పొరేషన్‌లో మొత్తం 94 మంది సభ్యులు వుంటారు.

ఇంతకు పూర్వం ఆరుగురు కాంగ్రెసు వాదులు ఎన్నికయ్యారు.

మొత్తం పోటీలో 262 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారు. చివరి దశలో నలుగురు విరమించుకొన్నారు. అయినప్పటికి వారి బాలెట్ పెట్టెలు వుంచారు. పోలింగ్ బూత్‌లలో 186 బూత్‌లను స్త్రీలకు ప్రత్యేకించారు.

పారిశ్రామిక ప్రాంతమైన జమిస్తాన్‌పూర్, ముస్లింలు అధికంగా నివసించే పాత నగరం ప్రాంతం మినహా మిగిలిన చోట్ల పోలింగ్ మందకొడిగ జరిగింది.

తన వలుకుబడి తగ్గిపోతున్నప్పటికి ఇత్తేహాద్ ముస్లిమీన్‌కు పాత బస్తీలో గణనీయమైన వలుకుబడి వుండడం వల్ల కాంగ్రెసు గట్టి ప్రతిఘటనను ఎదుర్కొన వలసి వచ్చినది.

పోలీసులు గట్టి బందోబస్తు చర్యలను గైకొన్నారు. పోలీసు ఉన్నతాధికారులు, కార్పొరేషన్ కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కొన్ని ప్రాంతాలలో ఉదయం చుక్కుగా జరిగిన పోలింగ్ మధ్యాహ్నం బారీ వర్షాలు బడిన సమయంలో చాల మందకొడిగా జరిగినది.

ప్రజాస్వామ్య పరిరక్షణ

సోషలిస్టు సమాజ స్థాపనద్వారా మాత్రమే సాధ్యమని మద్రాసులో కృష్ణమీనన్ వివరణ

మద్రాసు, జూన్ 28—

శ్రీ నెహ్రూ నిర్యాణం అనంతరం దేశంలో సాఫీగా జరిగిన మార్పులు భారత దేశంలో ప్రజాస్వామ్యం విజయవంతం కాగలదన్న విషయంలో శ్రీ జవహర్‌లాల్‌కుగల విశ్వాసం సరియైనదేనని ధ్రువపరుస్తున్నవని శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

శ్రీ కృష్ణమీనన్ ఇక్కడొక బహిరంగ సభలో మాట్లాడుతూ, సాఫీగా జరిగిన ఈ మార్పులు దేశానికి పటిష్ఠతను చేకూర్చినవని. ఇతర దేశాల నైతిక గౌరవాన్ని సంపాదించి పెట్టినవని చెప్పారు.

ప్రజాస్వామ్య విధానాన్ని అవలంబిస్తున్న ప్రభుత్వాన్ని మొత్తం దేశ ప్రజలంతా బలపరచేటట్టు మారడం మన విధి అని ఆయన పేర్కొన్నారు.

అయితే దీని అర్థం ప్రభుత్వం అవలంబించే సాంఘిక కార్యక్రమం, అదిచేసే మార్పులలో జోక్యం చేసుకొనవద్దని కాదని ఆయన వివరించారు.

శ్రీ నెహ్రూ గొప్ప ప్రత్యక్షానుభావంకల రాజకీయ వేత్తఅని, అందువల్లనే ఆయన తన వారసుని పేర్కొనలేదని, భారత దేశం ప్రజాస్వామ్య దేశ మయినందువల్ల, వారసుని ప్రజలే నిర్ణయించుకొనవలసి వున్నదని శ్రీకృష్ణమీనన్ అన్నారు.

సమానత్వం లేకుండా నిజమైన స్వేచ్ఛ వుండజాలదని, ప్రజలను వర్గాలుగా విడదీసే దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం వుండజాలదన్న అభిప్రాయాన్ని శ్రీ నెహ్రూ ప్రజలలో కలుగజేశారని, ఇదే ఆయన చేసిన గొప్ప సేవఅని ఆయన వివరించారు.

అందే దీని అర్థం దేశంలో సోషలిస్టు సమాజాన్ని స్థాపించాలని ఆయన చెప్పారు.

ప్రస్తుతం వున్న భూమి మానవుని నిష్పత్తిలో దేశ జనాభా పోషణ సాధ్యం కాదని, గ్రామీణ పారిశ్రామికీకరణ ద్వారానే ఈ సమస్య పరిష్కరింప బడగలదని ఆయన తెలిపారు.

ప్రస్తుతం వున్న సంఘర్షణ నిజానికి అతివాదులు, మితవాదుల మధ్య లేదని, అభివృద్ధి కాముకుల అభివృద్ధి నిరోధకుల మధ్యకల సంఘర్షణఅని ఆయన చెప్పారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకై పేదలు, ధనికుల మధ్య వున్న వ్యత్యాసం కారణంగా ఏర్పడిన లేదావల్ల ఏర్పడిన పేదరికాన్ని తొలగించాలని, సోషలిస్టు సమాజ స్థాపనవల్లనే ఇది సాధ్యమని ఆయన వివరించారు.

దేశంలో ఆహార సమస్యను గురించి శ్రీ కృష్ణమీనన్ ప్రస్తావిస్తూ, ప్రస్తుతానికి వెంటనే మన అవసరాలు తీర్చుకొనడానికై ప్రపంచంలోని ఏ ప్రాంతంనుంచి అయినా ఆహారధాన్యాలు దిగుమతి చేసుకొనడంలో తప్పులేదని, అయితే యెల్లప్పుడు ఇతరదేశాల ప్రజల శ్రమపైనే ఆధారపడి మనం జీవించగలమని భావించడం పొరపాటని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకొనడం ద్వారా బాటి ధరలు తగ్గించవచ్చునన్న భావం వాస్తవ విరుద్ధమైనదని ఆయన అన్నారు.

ఆహార సమస్యను జాతీయ సమస్యగా గుర్తించాలని, ఈ సమస్యను పరిష్కరించడానికై అవసరమయితే దేశ రక్షణకు ప్రభుత్వం తీసుకొనే విస్తృతాధికారాలను కూడా అమలు జరపాలని ఆయన కోరారు.

ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమయిన విదేశీ పెట్టుబడుల పట్ల జాగ్రత్తగా వుండవలసిందిగా ఆయన ప్రజలను హెచ్చరించారు.

శ్రీ కృష్ణమీనన్ అలీన విధానాన్ని సమర్థిస్తూ, దేశం ఎట్టిపరిస్థితులలోను ఏ రాజ్యకూటంలోను చేరకూడదన్నది ఈ విధానం అర్థమని, ఇది శాంతి సహకార విధానమని ఆయన వివరించారు.

బొంబాయి రేవులో కాంట్రాక్టు పని పద్ధతి

ఆహారధాన్యాలను ఓడలనుంచి దింపడంలో రద్దు చేసినట్టు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

బొంబాయి, జూన్ 28—

బొంబాయి ఓడరేవులో దిగుమతి అవుతున్న ఆహార ధాన్యాలను ఓడలనుంచి రేవులోకి దింపడంలో ప్రస్తుతమున్న కాంట్రాక్టు పద్ధతిని రద్దు చేసినట్టు కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ ప్రకటించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న జరిపిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ పై విషయాన్ని తెలియజేశారు.

ఆహార ధాన్యాల సరఫరను ఓడల నుంచి దింపే "మటాడి" కార్మికులకు వేతనాల పెరుగుదల పథకాన్ని వర్తింప జేస్తున్నట్టు కూడా ఆయన ప్రకటించారు. ఇప్పటివరకు ఈ పథకం "మటాడి" కార్మికులను మినహాయించి మిగతా డాక్ పనివారి విషయంలో అమలు జరుపబడుతున్నది.

తాను తీసుకున్న ఈ నిర్ణయాలు ఆహార ధాన్యాల రవాణా త్వరితంగా కావడానికి తోడ్పడగలవని ఆశిస్తున్నానని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం, బొంబాయి పోర్టు ట్రస్టు, కార్మికసంఘాల ప్రతినిధులతో సుదీర్ఘమయిన చర్చలు జరిపిన తర్వాత తాను పై నిర్ణయాలు తీసుకున్నానని ఆయన తెలియజేశారు.

శ్రీ సుబ్రహ్మణ్యం జరిపిన పత్రికా గోష్ఠికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నాయక్, రాష్ట్ర సివిల్ సప్లయిల శాఖ మంత్రి శ్రీ హోమి జె. హెచ్. తల్వార్‌ఖాన్‌లు కూడా హాజరయినారు.

ఆహార ధాన్యాలను ఓడలనుంచి త్వరగా దింపడంలో తమ పూర్తి సహకారాన్ని అందజేయగలమని కార్మిక సంఘం ప్రతినిధులు హామీ ఇచ్చినట్టు మంత్రి చెప్పారు. సరకులను దింపే కార్యక్రమం త్వరితంగా జరిగిన పక్షంలో రోజుకు వదివేల టన్నుల చొప్పున ఆహార ధాన్యాలను దిగుమతి చేయవచ్చునని ఆయన చెప్పారు.

దీనికితోడు "మటాడి" కార్మికులు చిత్తశుద్ధితో తమ పనిని నిర్వహించని కారణంగా డాక్స్‌లో 15 వేల టన్నుల ఆహార ధాన్యాలు రవాణా కాకుండా వుండిపోయినవని అన్నారు. సరుకు రవాణా కాకుండా నిలిచిపోవడానికి తాము బాధ్యులము కామని, రవాణా కాంట్రాక్టర్లే ఇందుకు బాధ్యులని కార్మిక సంఘం ప్రతినిధులు ఆరోపించారు.

కాంట్రాక్టర్‌లో చేసుకున్న ఒప్పందం ప్రకారం కార్యక్రమం అమలు జరగడం లేదని ఈ ప్రతినిధులు తెలిపారు.

ఇప్పటివరకు డాక్‌యార్డునుంచి, వివిధ రైల్వే యార్డులకు ఆహారధాన్యాల రవాణా కాంట్రాక్టు పద్ధతిపై కొనసాగుతున్నది. శ్రీ సుబ్రహ్మణ్యం తీసుకున్న నిర్ణయాన్నిబట్టి ఈ పద్ధతి రద్దుచేయ బడుతుంది.

గోధుమ వంట పుష్కలంగా గల రాష్ట్రాలనుంచి గోధుమను తమ రాష్ట్రానికి సప్లయి చేయాలన్న మహారాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థనను తాను అంగీకరించినట్టు కేంద్ర మంత్రి తెలియజేశారు.

ప్రస్తుతమున్న జోనల్ పద్ధతివల్ల మహారాష్ట్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలనుంచి గోధుమ కొనుగోలు చేసుకునే అవకాశం లేదు.

రవాణా, కమ్యూనికేషన్ సౌకర్యాలు

నాల్గవ ప్రణాళికలో నాలుగు వేలకోట్ల పెట్టుబడి

బొంబాయి, జూన్ 28—నాలుగవ ప్రణాళికలో రవాణా, కమ్యూనికేషన్‌ల నిమిత్తం సుమారు నాలుగు వేలకోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అందనావేసినట్టు ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక మెహతా నిన్న వెల్లడించారు.

ఈ సొమ్ములో 850 కోట్ల రూపాయలను రోడ్డు రవాణాపై వ్యయపరచస్తారు.

భారతీయ రోడ్లు, రవాణా అభివృద్ధి సంఘం సమావేశంలో అశోకమెహతా మాట్లాడుతూ, ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థలో రవాణాకు విశేష ప్రాధాన్యం వున్నదన్నారు.

రవాణా విషయంలో అవరోధ మేర్పడితే ఉత్పత్తి కార్యక్రమానికి దెబ్బ తగలగలదని అనుభవంవల్ల తేలుతున్నట్టు ఆయన చెప్పారు.

పూంచ్ ప్రాంతంలో తిరిగి పాక్ సైనికుల కాల్పులు

న్యూఢిల్లీ, జూన్ 28—పాకిస్తానీ సైనికులు జూన్ 24 వ తేదీ రాత్రి, 25 వ తేదీ ఉదయం తిరిగి పూంచ్, మెంధార్, నౌషారంగాలలో భారతీయ గస్తీ కేంద్రాలపై కాల్పులు జరిపారు.

భారతీయ సైనికులు ఎదురు కాల్పులు జరిపారని, ఉభయత్రా ఎవరూ గాయపడడంగాని, మరణించడంగాని సంభవించలేదని ఇక్కడకు తెలియవచ్చింది.

పాకిస్తానీయులు యుద్ధవిరమణ రేఖనుంచి ఉల్లంఘించినందుకు ఇండియా సమితి పరిశీలకులకు ఫిర్యాదు చేసింది.



"గుండె లుంటే, దూకు!"

"ఇండియాకు సైనిక సహాయాన్ని అమెరికా నిలిపివేయకపోతే, అమెరికా నాయకత్వంకింద జరిగిన పరస్పర రక్షణ సైనిక సంధులనుంచి తప్పుకొనడాన్ని గురించి పాకిస్తాన్ ఆలోచించవలసివస్తుంది"—పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో

("నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో)

1964 జూన్ 29 సోమవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ చవితి
చవితి: మ॥ 2.01
రవిస్థ: రా॥ 10.29
వర్జ్యం: లేదు

1964 జూన్ 30 మంగళవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ పంచమి
పంచమి: మ॥ 2.45
శతభిషం: రా॥ 11.42
వర్జ్యం: ఉ॥ 6.03 నుంచి 7.44 వరకు

సైప్రస్ సమస్య

బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చలకు టర్కిష్ ప్రధాని లండన్ రాక

లండన్ జూన్ 28—సైప్రస్ సమస్యను గురించి బ్రిటిష్ ప్రభుత్వంలో చర్చలు జరపడానికి టర్కిష్ ప్రధాని ఇస్మత్ - ఇనోమా నిన్న న్యూయార్క్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్‌డగ్లస్ హ్యూమ్‌తో నేటి రాత్రి చర్చలు జరుపుతారు.

వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ జాన్సన్‌తోను, న్యూయార్క్‌లో ఉథాంట్‌తోను, చర్చలు జరిపిన తర్వాత ఆయన ఇక్కడకు వచ్చారు.

ఆహార ధాన్యాల ధరల పెరుగుదలపై ఆందోళన

గవర్నర్ ప్రసంగంపై శాసనమండలి చర్చ సందర్భంలో వెల్లడి

హైదరాబాద్, జూన్ 28—

ఆహార ధాన్యాల, కాయ ధాన్యాల ధరల పెరుగుదల సమస్య ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో గవర్నర్ ప్రసంగంపై జరిగే మూడు రోజుల చర్చ సందర్భంలో ప్రధానాంశమైనది.

గవర్నర్ ప్రసంగానికి అభినందన తీర్మానాన్ని శ్రీ ఎం. ఆనందం ప్రతిపాదిస్తూ, ఆహార ధాన్యాల పెరుగుదల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అని అన్నారు.

ముఖ్య మంత్రుల సభ ఎలాంటి నిర్ణయాలను చేసినప్పటికీ, తక్షణం అవసరమైన రీతిని ఆహార ధాన్యాల పంపిణీకి సక్రమమైన ఏర్పాటు చేయవలసిన అవశ్యకత ఎంతైనా వున్నదని ఆయన అన్నారు.

ప్రస్తుత క్లిష్ట పరిస్థితికి ద్రవ్యోల్బణం, మధ్యదళారీల లాభార్జన ప్రధాన కారణంగా అయన పేర్కొన్నారు. వృద్ధాయాయానికి స్వస్తిచెప్పడం ద్వారా ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని చాలవరకు తగ్గించవచ్చునని ఆయన సూచించారు.

కేంద్ర ప్రభుత్వం తన వ్యయాన్ని 70 కోట్ల మేరకు తగ్గించుకొనడంవల్ల ఆయన హర్షాన్ని ప్రకటిస్తూ, రాష్ట్ర ప్రభుత్వంకూడా ప్రణాళికేతర వధకాల వ్యయాన్ని, సాంఘిక సంక్షేమశాఖలాంటి శాఖల వ్యయాన్ని తగ్గించుకొనాలని ఆయన కోరారు.

సాంఘిక సంక్షేమ శాఖ వ్యయంలో కనీసం నూటికి పదివంతులైనా సక్రమంగా వ్యయపరచడం లేదని ఆయన ఆరోపించారు.

మధ్యదళారీల అధిక లాభార్జనను అరికట్టడానికి శ్రీ ఆనందం ఒక సూచనచేస్తూ, ఉత్పత్తిదారునికి, వినియోగదారునికి మధ్య అన్ని దశలలోను సహకార సంఘాలను ఏర్పాటు జేయాలని అన్నారు. సహకార ప్రాతిపదికపై రైసు మిల్లులను స్థాపించాలని ఆయన సూచించారు.

విజయవాడ గృహ దహనకాండ

విజయవాడ గృహదహన కాండపై పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ నివేదికను సభకు సమర్పించాలని ఆయన కోరారు. కమ్యూనిస్టుల కార్యకలాపాలను అరికట్టడానికి తగు చర్యలు గైకొనాలని ఆయన కోరారు.

ప్రస్తుతం ప్రైవేటు,ఎయిడెడ్ పాఠశాలలు వసూలు చేస్తున్న "అధిక" రుసుముల విషయంలో ఆయన ఫిర్యాదు చేశారు.

కమ్యూనిస్టు ప్రతిపక్షం నాయకుడు శ్రీ మగ్దూం మొహిద్దీన్ ప్రసంగిస్తూ, ఆహార ధాన్యాల ధరలలో ఇటీవల వివరీతమైన పెరుగుదల వున్నదని అన్నారు.

ఈ విషయం ప్రభుత్వం ప్రజల కష్ట సమయంలో వారికి న్యాయం చేకూర్చ లేదని, ఆహార ధాన్యాలను దొంగతనంగా నిల్వ చేసిన పెద్ద వ్యాపారులకు ప్రభుత్వం లొంగిపోయినదని ఆరోపించారు.

చౌక దుకాణాదారులు అవలంబిస్తున్న అక్రమ పద్ధతులను స్వయంగా చూడడానికి ముఖ్యమంత్రిని తనతోపాటు రావలసినదని ఆయన ఆహ్వానించారు.

చౌక దుకాణాదారుల ఏజెంట్లు ఆ దుకాణాల ముందు వుండే క్యూలలో ఆహారధాన్యాల "కానుగోలు" చేయడానికి ముందు భాగంలో వుండడం జరుగుతున్నదనే విషయాన్ని తాను కనుగొనగలనని ఆయన అన్నారు.

స్వదేశీయ నెహ్రూ విధానాలను కొనసాగించగలమని గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్నప్పటికీ, అటీన విధానం, సెక్యూలరిజం విషయం పాకిస్తానింపక పోవడం పెద్ద లోపమని ఆయన అన్నారు.

ఫిలిప్పీన్స్ కొత్త ప్రతిపాదనకు టుంకు తిరస్కృతి

కౌలాలంపూర్, జూన్ 28— మలేసియా సమన్వయపట్ల ఇండోనేసియా వైఖరిలో మార్పు వచ్చిన సూచనలు కానరాని పక్షంలో విదేశాంగ మంత్రుల సమావేశానికి మలేసియా హాజరుకాదని టుంకు అబ్దుల్ రహ్మాన్ మొన్న ఫిలిప్పీన్స్‌కు తెలియజేశారు.

ప్రెసిడెంట్ మకాపాగల్ కొత్త తీర్మానానికి సమాధానమిస్తూ టోక్యో ఒలింపిక్స్ విఫలమైన ఫలితంగా మలేసియా ప్రతిపాదన కార్యక్రమాన్ని మరింత తీవ్రతరం చేయడానికి తమకు స్వేచ్ఛ లభించినదని ఇండోనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో చేసిన ప్రకటనను టుంకు అబ్దుల్ రహ్మాన్ ఫిలిప్పీన్స్ దృష్టికి తీసికొనివచ్చినట్టు మలేసియా ప్రభుత్వవర్గాలవారు చెప్పారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్

29 వ తేదీన కలకత్తా రాక

కలకత్తా, జూన్ 28 —రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ నెల 29 వ తేదీన ఇక్కడకు వచ్చి ఒక రోజు వుంటారు.

దమ్‌దమ్ విమానాశ్రయం నుంచి రాజ్‌భవన్‌కు వెళ్ళే దారిలో ఆయన కలకత్తా యూనివర్సిటీకి చెందిన దర్బంగా భవనాల వద్ద కీ. శే. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు.

ఇంకా మరి కొన్ని కార్యక్రమాలలో కూడా ఆయన పాల్గొంటారు.

ఆ మరునాటి ఉదయం ఢిల్లీ వెళ్ళడానికి ముందు ఆయన ఈ సంవత్సరారంభంలో జరిగిన సంఘర్షణలలో కలకత్తాలో దెబ్బతిన్న కొన్ని ప్రాంతాలను సందర్శిస్తారు.

శ్రీ సందాతో కాశ్మీర్ ప్రధాని భేటీ

న్యూఢిల్లీ, జూన్ 28—కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ నిన్న కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాను, ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారిని కలుసుకున్నారు.

కాశ్మీరు సంబంధించిన సమస్యలపై వారు చర్చించినట్టు తెలుస్తున్నది.

శ్రీ సాదిక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కూడ కలుసుకున్నారు.

పుదుచ్చేరి కాంగ్రెసు ఎన్నికల సంఘం

శ్రీ కామరాజ్‌చే నియామకం

న్యూఢిల్లీ, జూన్ 28 — పుదుచ్చేరిలో పార్టీ అభ్యర్థులను ఎన్నిక చేయడానికి కేంద్ర పార్లమెంటరీబోర్డుకు తగు సిఫారసులను చేయడానికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ అయిదుగురు సభ్యులతో ఎన్నికల సంఘాన్ని నియమించారు.

30 మంది సభ్యులుగల పుదుచ్చేరి శాసన సభకు ఆగస్టులో ఎన్నికలు జరగనున్నవి. పుదుచ్చేరి ఇండియాలో విలీనం అయిన పిదప ఇదే ప్రథమంగా జరుగుతున్న ఎన్నికలు.

ఎన్నికల సంఘం సభ్యులు: శ్రీ కందస్వామి (ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు) చైర్మన్‌గా శ్రీయుతులు ఇ. గౌబర్టీ (పుదుచ్చేరి ముఖ్యమంత్రి) శివప్రకాశం (ఎం. పి.) వి. ఖైంకటసుబ్బారెడ్డియార్ (ఎం. ఎల్. ఎ) పి. షణ్ముగం (ఎం. ఎల్. ఎ.) సభ్యులుగా వుంటారు.

(4 వ పేజీ తరువాయి)

యంలో ఆదర్శాన్ని నెలకొల్పగలవని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

"ఎవరినైనా ఈదాధ్యత వహించ వలసిందిగా కోరడానికి ముందు నేను ఈ ప్రకటన చేస్తున్నాను. ఇది బలవంతం మీద రుద్దవలసిన విషయంకాదు. దేబర్ కమిటీ నివేదికలో చేసిన సూచనను ముఖ్యమంత్రులు పాటించగలరని నాకు నమ్మకం కలదు" అని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్‌నుంచి మహారాష్ట్ర, గుజరాత్‌లకు ఆహార ధాన్యాల సప్లయి విషయంలో పాత ఒప్పందాలు కొనసాగించాలని ముఖ్యమంత్రుల మహాసభ నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌కు లక్ష టన్నుల బియ్యం: కేంద్రంచే రేటా యింపు

కలకత్తా, జూన్ 28—ఈ ఏడాది పశ్చిమ బెంగాల్‌కు అదనంగా లక్ష టన్నుల బియ్యం కేటాయించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొన్న అనంతరం ఢిల్లీనుంచి ఇక్కడకు తిరిగి వచ్చిన శ్రీ సేన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కేంద్రం అందజేసిన ఈ సహాయంతో రాష్ట్రంలో బియ్యం ధరలు నిర్ణయానికి కొత్త ప్రయోగం విజయవంతం కాగలదని తాను విశ్వసిస్తున్నా నన్నారు.

కేంద్రప్రభుత్వం నిర్ణయించే ధరలను అమలుజరపడానికి తన ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని ఆయన చెప్పారు.

వర్తకులకు ఉత్తర ప్రదేశ్ ఆహార మంత్రి విజ్ఞప్తి

లక్నో, జూన్ 28— ఉత్తర ప్రదేశ్ ఆహార మంత్రి శ్రీ జగన్మోహన్‌సింగ్ నేగి నిన్న ఇక్కడ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆహార ధాన్యాలకు గరిష్ఠ ధరలు నిర్ణయించాలని భావించిన కారణంగా తమ నిల్వలు బయటకుతీసి మార్కెట్‌లో ప్రవేశపెట్టవలసిందిగా ఆహార ధాన్యాల వర్తకులకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం తన ఆహార ధాన్యాల నిల్వలను మిగులు ప్రాంతాల నుంచి, లోటు ప్రాంతాలకు తరలించాలని నిశ్చయించినట్టు ఆయన తెలియజేశారు.

గోధుమకు గరిష్ఠ ధరలు నిర్ణయించడానికై జిల్లా అధికారులు ఏర్పాటుచేసే సమావేశాలకు హాజరు కావడానికి వివిధ జిల్లాల లోని వర్తకులు సుముఖతను వ్యక్తం చేస్తున్నట్టు ప్రభుత్వానికి అందిన వార్తలు వల్ల తెలుస్తున్నది.

దినవాక్యం

అగ్నిబాధితులను ఆదుకొనండి

ఇటీవల విజయవాడ నగరంలోను, పరిసరప్రాంతాలలో తలవనితలంపుగా వందలాది ఇండ్లు అగ్నికి ఆహుతియై వేలాది కుటుంబాలవారు నిరాశ్రయులైనారు. ఇట్టిబాధితులలో నూటికి తొంబదివంతులు మధ్య తరగతికి, నిరుపేద తరగతికి చెందినవారు. అసలే దుర్భర దారిద్ర్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు "గోరుచుట్టుపై రోకటిపోటన్నట్టు" నివాసమున్న ఇండ్లు తగులబడిపోవుట దురదృష్టం. కాలినవి కాలిపోగా మిగిలిన సామాగ్రితో అక్కడక్కడ తలదాచుకున్న ప్రజలు వర్షపు జల్లులవల్ల చాల ఇబ్బందులకు గురియగుతున్నారు. ముందు ముందు భారీ వర్షాలలో ఇంకను కష్టములపాలగుదురు. ఇప్పుడు ప్రభుత్వంవారు, పురపాలక సంఘంవారు, పురజనులలో దాతలు, సహృదయులు చేతనయిన ఎక్కువ సహాయము చేస్తున్నారు.

ఇట్టి తరములో చలనచిత్ర రంగము నకు చెందిన తెలుగు, తమిళ, మళయాళ, కన్నడ నటులు, నటీమణులు వారు, వీరు నన భేదము లేక యీ ఆపత్సమయములో చిత్ర ప్రదర్శనముల ద్వారా, నాటక ప్రదర్శనముల ద్వారా ఓరిగా ధనము సేకరించి సక్రమమయిన విధమున బాధిత కుటుంబాలకు చేయూత నిత్తురని ఆశిస్తున్నాను. ఒకప్పుడు రాయలసీమకు కరువు సంవర్తంలోను, జాతీయ రక్షణనిధి సమర్పణ సమయంలోను,ఇటీవల స్థానికి వెలిదండ్ల హనుమంతరాయగ్రంథాలయోద్ధరణ విషయములోను కొంతమందిమనసినిమాతారలవారికున్న దాతృత్వమును దేశభక్తిని సోదర మానవులపై గల అభిమానమును వ్యక్తీకరించారు. దీనినే వ్యక్తిగత పబ్లిసిటీగా భావించి పట్టుదలతో ఒక కార్యక్రమము ఏర్పాటు చేసి సినీనటీనటులు, టెక్నీషియన్లు, దర్శకులు, ప్రొడ్యూసర్లు, స్టూడియోల అధిపతులు, డిస్ట్రిబ్యూటింగు కంపెనీల యజమానులు, రచయితలు మొదలయిన వారు ఉత్సాహముతో శక్తి కొలది సహాయం చేయ ప్రార్థన.

సలాది బాలసరస్వతి,
విజయవాడ.

• • •

విజయవాడలో పంచదార కొరత

విజయవాడలో కార్డు హోల్డర్లకు ఇచ్చే పంచదార కోటాను గురించి కొన్ని విషయములు మీ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకొని వచ్చుట నా కర్తవ్యముగా భావిస్తున్నాను.

ప్రతి పది రోజులకు ఒకసారి కార్డు హోల్డర్లకు పంచదార ఇచ్చుటకు ఏర్పాటు చేయబడినది. మా రిటైలు వ్యాపారస్తులకు వచ్చే టప్పటికి కనీసం నాలు రోజులు ఆలస్యం అవుతూవుంది. మిగతా ఆరు రోజులలో మా వారం రెండు. హోల్‌సేల్ డీలర్సు వారం రెండులో కలిసివున్నది మిగతా రోజులలో కూడా మాకు దెలివరీలు సక్రమంగా జరగుటలేదు. అందువల్ల కార్డు హోల్డర్లు ఇబ్బంది పడుతున్నారు.

ఉదాహరణకు మాలో చాలా మందికి ఈసారి కె. డి. సి. ఎం. సొసైటీ వారివద్ద పంచదార తెచ్చి కార్డు హోల్డర్‌లకు ఇవ్వవలసినదిగా 24, 25, తేదీలలో పర్మిట్లు వచ్చినవి కాని, ఈ రోజు 6వ తేదీవరకు మాకు సరుకు రాలేదని కె. డి. సి, యమ్. సొసైటీ వారు చెప్పుతూ ఇంతవరకు పంచదార దెలివరీ ఇవ్వకుండా కాలహరణం చేస్తున్నారు. కొంతమంది డీలర్లవద్ద బిల్లువాని రూపాయలు కూడా తీసుకొని ఇంకనూ పంచదార దెలివరీ ఇవ్వలేదు. ఈమాదిరిగానే లోగడ కూడా చేసినారు.

ఈ విషయంలో మేము 20.6.64 వ తేదీన సివిల్‌సప్లయిస్ రిజనల్ డైరక్టరు శ్రీ అబ్రహాంగారిని కలుసుకోగా ఈవిషయం పూర్తిగా పనికుండానే అనుచితంగా మాట్లాడినారు అని చెప్పినవుడు తెచ్చుకోండి అని చెప్పినారు. ఈ విషయంలో సైఅధికారులను కలుసుకొనుటకు ప్రయత్నిస్తున్నాము. కాన, ప్రజలు యథార్థవిషయములను తెలుసుకొని మాకు సహకరించవలసినదిగా కోరుతున్నాను.

మద్దాళి రామలింగస్వామి,
వైస్ ప్రెసిడెంట్.
విజయవాడ కాఫీ రిటైలు కిరాణా అండ్ జనరల్ మర్చంట్సు అసోసియేషన్ (రిజిష్టర్డు)

• • •

పండితుల దుస్థితి

తెలుగుదేశమున పండితులేర్పడిన దుస్థితులను సూక్ష్మదృష్టితోపరిశీలించి, వేతనస్థాయిలలోను, సర్వీసు పరిస్థితులలోను, వారి సౌకర్యమునై, అతి ముఖ్యమైన సంస్కరణముల ప్రవేశపెట్టి నందుకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారెంతో అభినందనీయులు. పండితుల యెడ ఆయనకు గల అభిమానము అద్వితీయము.

కాని సంవత్సరాల తరబడి చాలీచాలని జీతభత్యములతో క్రుంగిపోతున్న కొంత మంది పండితులు సవరించిన వేతనముల ఇంకను పొందకుండుట చాల శోచనీయము. 1958లో సవరించిన స్కేళ్లు కొంతమంది, 1961లో సవరించిన స్కేళ్ళు మరికొంత మంది, ఇప్పటి వరకును పొందలేకున్నారు ఇది చాల విచారకరమయిన విషయము.

ఇది ఇలాఉండగా ప్రస్తుతం ముఖ్యమంత్రి గారు ప్రకటించిన స్కేళ్లు మరెప్పుడు అందునో తెలియకున్నది.

కాన ముఖ్యమంత్రిగా రీవిషయమున తగు జోక్యము కలిగించుకొని, సవరించిన ప్రకారం తొందరలో పండితుల కిందనుట్టి నిర్ణయించుటకు సాయపడి, సత్వర చర్యలు గైకొందురని ఆశిస్తున్నాను.

సి. పరమయ్య,
(అధ్యక్షులు), తెనాలి.

ఎస్. ఎస్. ఎల్. సి. హిందీ పాఠ్య పుస్తకం

ఈ సంవత్సరం ఎస్. ఎస్. ఎల్. సి. హిందీ పాఠ్య పుస్తకం విద్యార్థుల స్థాయికి మించి వున్నది.

పుస్తకంలో మొదట అయిదు పద్యములివ్వబడినవి. వీటిలో రెండు "తులసీదాస్", "సూరదాస్" కృతమైన ప్రాచీన పద్యములు, మరి రెండు "దినకర్", కవియోగి వ్రాసిన ఆధునిక పద్యములు. 5 వ పద్యం మినహా నాల్గు పద్యములు విద్యార్థుల ప్రస్తుత స్థాయికి అనుకూలంగా కాక కఠినంగా వున్నవి. 6, 7, 15 పాఠములలో విషయము మంచిదే అయినప్పటికి కఠినంగా వున్నవి.

ప్రాచీన పద్యములతో పాటు కఠినమైన కొన్ని పాఠములుకూడ తొలగించడం పుస్తకం కాగలదు.

50 మార్కులు హిందీలో (ఎస్. ఎస్. ఎల్. సి.) సంపాదించి పి. యు సి. లో హిందీ తీసుకొన్న విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు లభించునని ప్రభుత్వం ప్రకటన వెలువడింది. తదనుగుణ్యంగా ఎక్కువ మార్కులు సంపాదించుటకు కూడ పాఠ్య గ్రంథం అనుకూలించడం అవసరం, గనుక తగు నిర్ణయం గైకొనగలరని విశ్వసిస్తున్నాను.

పొట్లూరి గణపతిరావు,
హిందీపండిట్,
పెదకాకాని హైస్కూలు.

• • •

సముచిత సూచన

తాము జూన్ 24వ తేదీ "ఆంధ్రజ్యోతి"లో వ్రాసిన "ఇవహార్ స్మృతి చిహ్నాలు" అనే సంపాదకీయం నా హృదయంలో స్థిర ముద్ర వేసికొన్నది. స్మృతి చిహ్నములు నేర్పరచుటలోని అవకతవకలు, తరువాతి బాధ్యతా కర్తవ్యాన్ని నిర్ణయించుట సంపాదకీయంలో చక్కగా వివరింపబడినవి. వీర పూజా తత్త్వం, అవతార మూర్తిత్వము నందికముందే ఆంధ్ర జనతమ. అధికారులను హెచ్చరించినందుకు ధన్యవాదాలు. ఈదురవస్థ భారతదేశం మొత్తంమీద నున్నది కావున, చిన్న కరపత్రముగ అన్ని భాషలలోను ముద్రించి ఎల్లపత్రికలకు మీ సంపాదకీయాన్ని పంపినచో నెంతయో సముచితముగ నుండును.

కె. ఎం. శర్మ,
తెలుగు వంటిట్, వీరపట్టణం.

• • •

రామచంద్రపురంలో కాలేజీ

తూర్పు గోదావరి జిల్లాలోని పెద్దజిల్లా కాలో రామచంద్రపురం ఒకటి. తూర్పు గోదావరిలో మొత్తం మూడు కాలేజీలు కలవు. జిల్లాలోని మొత్తం విద్యార్థులందరికి ఈ మూడు కాలేజీలలోని సీట్లు కూడ సరిపడవు. అందువల్ల పెక్కుమంది హైదువులకు సీట్లు దొరకక బాధపడుతున్నారు. రామచంద్రపురంలో జిల్లా పరిషత్ హయ్యర్ సెకండరీ స్కూలుకలదు. ఈ స్కూలును కాలేజీగా మార్చిన బాగుగవుండును. కావున రామచంద్రపురంలో కాలేజీకి నూతన భవనము నిర్మించనవసరంలేదు. దయచేసి రామచంద్రపురంలోని హైస్కూలు కాలేజీ క్రింద మార్చవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనివల్ల పెక్కుమంది విద్యార్థులు పై చదువులు చదువుటకు అవకాశముండును.

బాబ్జీ,
రామచంద్రపురం.

హైదరాబాద్ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ జూన్ 25 వ తేదీన అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, గోవాకు విద్యుచ్ఛక్తి సప్లయి విషయమై మైసూరు ఎలక్ట్రిసిటీబోర్డుకు, గోవా ప్రభుత్వానికి మధ్య ఇంతవరకు ఎట్టి ఒప్పందం జరగలేదని చెప్పినట్టు బెంగళూరు వార్త.

(8 వ పేజీ తరువాయి)

చదరపు మైళ్ళ విస్తీర్ణంలో భూసార రక్షణ చర్యలు జరగాలన్నమాట.

ఈ కార్యక్రమాల సక్రమ నిర్వహణకు భూసార రక్షణ వ్యవహార మండలులను ఏర్పాటుచేయాలి. విధిర రాష్ట్ర ప్రభుత్వాలు యిందుకు సంబంధించిన చట్టాలు చేయనున్నాయి. లేదా ఇదివరకటి చట్టాలను అమలు జరుపనున్నాయి. రెండుమూడు రాష్ట్రాలకు విస్తరించి వున్న చంబల్, హీరాకుడ్ వంటి అరగాణి ప్రాంతాలలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు భూసార రక్షణ చర్యలను సమన్వయ పరిచి నిర్వహించేందుకుగాను అంతరాష్ట్రీయమండలులనునియమించబానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. భాక్రా, దామోదరలోయ సంస్థ, మాల్‌బండ్ అరగాణి ప్రాంతాలలో అంతరాష్ట్రీయమ డలులు యిది వరకే నెలకొల్పబడి పనిచేస్తున్నాయి.

నదీలోయ ప్రాజెక్టుల అరగాణి ప్రాంతాలలో రానున్న ఇరవై అయిదేళ్ళలో భూసార రక్షణ కార్యక్రమాల నిర్వహణను పూర్తి చేయాలని సంకల్పం. అప్పటిలోగా ఈ కార్యక్రమం పూర్తికావాలంటే ప్రస్తుత భూసార రక్షణ కార్యక్రమ నిర్వహణను మరింత త్వరితగతిపరచడం అవసరం సాంకేతిక నిబ్బంది కొంత. సరియైన వ్యవస్థ లేకపోవడం-యిట్టి సమస్యలను అధిగమించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో వివిధ రాష్ట్రాల, కేంద్ర మంత్రిత్వశాఖల మధ్య ఇతోధిక సమన్వయాన్ని, సహకారాన్ని సాధించాలి. శ్రీనగర్‌లో జరుగనున్న సమావేశం ఈ అంశాలన్నింటిని కూలంకషంగా పరిశీలించనున్నది.

పశువైద్యం

అభినవ సహదేవ
స్వర్గీయ యేజెళ్ల శ్రీరాములు చౌదరి

పశుగ్రాసం అభివృద్ధి కృషి-6

పశువుల పెంపకానికి సహకార సంఘాలు

మన దేశంలో చాల మందికి వ్యవసాయమే ముఖ్యమైన వృత్తిగా నున్నది. నూటికి 75 మంది వ్యవసాయమువల్ల జీవిస్తున్నారు. భారత దేశపు కృషీకలని జీవితము పశువులమీదనే ఆధారపడి వున్నది. పశ్చిమ దేశాలలో వ్యవసాయపు పనులు యంత్ర పరికరాలద్వారా నిర్వహింపబడుతుండగా భారత దేశపు రైతు తన వ్యవసాయపు పనులకు పూర్తిగా పశువులమీదనే ఆధారపడి వున్నాడు. అతడు తన పశువులేనిదే పని చేయలేడు. భూమిని దున్నుటకు, పైరునకు నీరు కట్టుటకు, బండిలాగుటకు ఎద్దులు అత్యవసరము. తన గోవులనుంచి పాలు, సంపాదించుకొనవలెను. భూములకు కావలసిన ఎరువు కూడ తన పశువులనుంచియే సంపాదించవచ్చును. ఈ రీతిగా పశువులు వ్యవసాయమునకు ప్రాణాధారములైనవి.

అందే నిరంకుశమైన పెంపకం వీరసమైన మేపు, నిరాదరణమైన నివాసము మున్నగు కారణాలవల్ల పశుసంతతి క్షీణించుచున్నది.

గ్రామములో ఈవిషయమై చ

ఆంధ్రజ్యోతి

పాడిపంటలు

మన దేశంలో

వ్యవసాయశాస్త్ర పురోగతి

గత రెండువేల సంవత్సరాలనుంచి భారత దేశంలో వ్యవసాయం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని, "ఎక్కడ చేసిన గొంగళి అక్కడే వున్నది" అని కొందరికి అభిప్రాయం. ఇది చాల సత్యదూరమైనదని చెప్పక తప్పదు. ఎందుకంటే ఎన్నో రకాల కొత్త పైరులు మన దేశంలో ప్రవేశపెట్టబడ్డాయి. నూతన విధానాలు కనిపెట్టబడి, అవలంబింపబడుతున్నాయి. ఇతర రంగాలలోవలె, వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు జరిగాయి, జరుగుతున్నాయికూడా.

అయితే ఇంతగా జరిగిన అభివృద్ధిని "వందల సంవత్సరాలు" (శతాబ్దాలను) గాకుండా "దశాబ్దాల"ను గనుక కొలబద్దగా పెట్టిపరిశీలించబడ్డయితే వ్యవసాయాభివృద్ధిలో కొంత నిస్తేజత కనిపిస్తుంది. ఈ నిస్తేజత

డాక్టర్
యం.యస్. రంధావా
(రైతెక్టర్ జనరల్, సాంద్ర వ్యవసాయ పథకం, మీరట్, ప్రధుత్వ ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ, కొత్తఢిల్లీ)

గ్రామంలో బయటపడాలంటే జరగవలసిందేమిటి? ఘనకున్న వనరులను, శక్తులను కేంద్రీకృత పరచి కృషి చేయడం, దానితోపాటు శాస్త్ర పరిశోధనలనుంచి బయటపడిన విషయాలను విస్తృతంగా అమలు పరిచేటట్టు చేయడం - అనేవి ముఖ్యమైనవి.

ఈ విస్తృత వ్యాసంలో ఇంతవరకు వ్యవసాయరంగంలో జరిగిన అభివృద్ధిని సూక్ష్మంగా వివరించదలచాను. అలాగే ఈ నిస్తేజతను చేదించి, భారతదేశంలో వ్యవసాయ రంగం మరింత ఉన్నతిని సందుకొనేందుకు - ఎక్కడెక్కడ మారిన శాస్త్ర విజ్ఞాన, పరిశోధన ఫలితాలను, ఎక్కువ లాభసాటిగా అమలు పర్చడానికివీలవుతుందో వివరించదలచాను.

క్రొత్త క్రొత్త పైరులు

ఇన్ని దేశం గురించి మరొక దేశంలో ఒకపైరు విత్తనాలను తీసుకొని వందిస్తే నిజంగా అదొక వింతగానే వుంటుంది. మనదేశంలో లేని ఇంతవులను, మనం "సర్కస్సుల్లో" చూచినప్పుడు మనకు నిజంగా అబ్బురంగానే వుంటుందికదా!

నిజానికి మన దేశానికి అన్నిరకాల పైరులను ఆఫ్రికా నుంచి మన దేశానికి తెచ్చుకున్నాం. క్రీ. శ. 1300 ప్రాంతంలో, ఇరాక్, అఫ్ఘనిస్థాన్‌ల నుంచి మహమ్మదీయులు "ప్రాక్"ను మన దేశంలో ప్రవేశపెట్టారు. ఇక మొగలాయి చక్రవర్తులు. అక్బరు, జహాంగీరులు ఉద్యానవనం అంటే ఎంతో శ్రద్ధ తీసుకునేవారు. వారు మధ్య ఆసియా నుండి "చెనార్" మొక్కలను తెప్పించి కాశ్మీర్‌లో నాటించారు. కాబూల్ నుంచి "చెర్రీ" చెట్ల మొక్కలను తెప్పించి పెంచారు.

మనదేశంలో వ్యవసాయ రంగమందు ఒక నూతన విప్లవం కలుగజేసింది పోర్చుగీసువారని చెప్పక తప్పదు. వారు 17 శతాబ్దంలో "నూతన ప్రపంచం" నుంచి పొగాకు, వేరుశనగ, బంగాళాదుంప (ఉర్లగడ్డ), చిలగడదుంప (గెనుసుగడ్డ). మొక్కజొన్న, పొప్పాయి, అనాస అదిగాగల రకరకాల పైరులను తీసికొనివచ్చి, మనకిచ్చిపోయారు. ఈ పైరులలో భారతదేశపు వ్యవసాయ, ఆర్థిక రంగంలోనే ఎంతో మార్పు వచ్చింది. 1535 సంవత్సరంలో స్పెయిన్ దేశస్థుల మూలంగా, ఇంగ్లండు దేశంలో ప్రవేశపెట్టబడిన టొమాటో (రామములగ) మనదేశంలోకి 18వశతాబ్దం ముందు వచ్చింది.

18 శతాబ్దపు చివరిభాగంలో బ్రిటిషువారెన్నో ప్రాజెక్టులు ప్రారంభించబడి పూర్తి

అరటి చెట్టు మొదలు వద్ద పిలకలు పుట్టుకొస్తాయి. వాటి నన్నిటిని పెరగనివ్వడం మంచిది కాదు. బాగా పెరిగేదాన్ని మాత్రమేవుంచి మిగతా వాటిని తీసివేయాలి

చేయబడ్డాయి. మరికొన్ని నిర్మాణంలో వున్నాయి. మూడవ ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి, మన దేశంలో 1000 లక్షల ఎకరాల మేరకు నీటిపారుదల సౌకర్యాలు విస్తరింపజేయడానికి సంకల్పించబడింది. మనదేశములో దరిదాపు 1700 లక్షల ఎకరాలకు సరిపడ నీటిని సాధించగల వనరులున్నాయని అంచనా, అంటే యింకా మనం దాదాపు (మూడవ ప్రణాళికానంతరం కూడా) 700 లక్షల ఎకరాలకు నీటి సరఫరా చేయడానికి తగు ప్రాజెక్టులను నిర్మించవలసియున్నదన్న మాట.

రసాయనికపు పెరువుల వినియోగం

రసాయనికపు పెరువుల వాడకం విషయంలో కూడా యిలాంటి అభివృద్ధే కనిపిస్తోంది. మనదేశంలో మొట్టమొదటి సారిగా రసాయనికపు పెరువులను పైరులకు మన రైతులు వేసిన నిదర్శనాలు 1895 కు పూర్వం కనిపించడంలేదు. వ్యవసాయ శాఖవారి పరిశోధన క్షేత్రాలలో 1920 ప్రాంతంలోనే రసాయనికపు పెరువులవలన ప్రయోజనం తెలుసుకోడానికి అనేక ప్రయోగాలు జరుపబడ్డాయి. రసాయనికపు పెరువులు పంటలు దిగుబడికి దోహదం చేస్తాయని రూఢిమైన తర్వాత రైతులే ఎరువులను వాడుటకలవాటు పడ్డారు. అందుచే మన దేశంలో రసాయనికపు పెరువులను తయారుచేసే పరిశ్రమ ప్రారంభించబడింది. 1938 సంవత్సరంలో మైసూరు రాష్ట్రంలోను, 1947 సంవత్సరంలో కేరళ రాష్ట్రంలో అమోనియం సల్ఫేటు తయారుచేసే ఫ్యాక్టరీలు నెలకొల్పబడ్డాయి. ఇక స్వతంత్ర భారత దేశంలో ప్రభుత్వ యాజమాన్యాన "సింద్రి ఎరువుల ఫ్యాక్టరీ" 1951 సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ఆ తర్వాత అనేక పెద్ద రసాయనికపు పెరువులను తయారుచేసే ఫ్యాక్టరీలు నెలకొల్పబడి, ఉత్పత్తి చేస్తున్నాయి. మరికొన్ని నిర్మాణంలో వున్నాయి. 1959 60 సంవత్సరంలో నత్రజని ఉత్పత్తి 33,314 మెట్రిక్ టన్నులు మాత్రమే ఉత్పత్తి చేయబడగా, 1962_63 నాటికి ఈ ఎరువుల ఉత్పత్తి 2,640,218 టన్నులకు పెరిగింది. అలాగే భాస్వరాన్ని 134,721 టన్నుల నుంచి 305 212 మెట్రిక్ టన్నులకు పెరిగింది. భారతదేశంలో వివిధ రసాయనికపు పెరువులను నుత్పత్తి చేసే కార్యక్రమాన్ని సమన్వయపరచడానికి ప్రభుత్వరంగంలో "ఫర్టిలైజర్ కార్పొరేషన్ అఫ్ యిండియా" అనే సంస్థ పనిచేస్తోంది. 1962_63 సంవత్సరంలో ఈ సంస్థ దాదాపు 138 లక్షల రూపాయల లాభం సంపాదించింది. ఈ సంస్థ 1961_62 సంవత్సరంలో ఏర్పాటు చేయబడింది. అస్సాం రాష్ట్రంలో నామ్‌రూప్ దగ్గర ఏర్పాటు చేయబోతున్న ఫ్యాక్టరీలో 1965 సంవత్సరం నుంచి ఎరువుల ఉత్పత్తి ప్రారంభమవగా, మహారాష్ట్రలో ట్రాంబేవద్ద ఏర్పాటు చేస్తున్న ఫ్యాక్టరీ యీ సంవత్సరంలోనే ఉత్పత్తి ప్రారంభింపవచ్చు.

మూడవ పంచవర్ష ప్రణాళికలో 800,000 మెట్రిక్ టన్నుల నత్రజని, 400,000 మెట్రిక్ టన్నుల భాస్వరాన్ని, 200,000 టన్నుల పొటాష్ అందజేయగల రసాయనికపు పెరువులను ఉత్పత్తి చేయవలసిందని నిర్దేశించబడింది.

వ్యవసాయ శాస్త్ర పరిశోధనలో మైలురాళ్లు

ఈ శతాబ్దం ప్రారంభంనుంచి వ్యవసాయ శాస్త్ర పరిశోధనలు విస్తృతంగా కొనసాగించబడ్డాయి. ఇంతవరకు జరిపిన పరిశోధనలు, వాటి ఫలితాలు, అవి రైతుల దెంతవరకు ఉపకరించాయి — అనే విషయాలను గురించి వర్ణించాలంటే ఈ చిన్న వ్యాసం చాలదు. అందుచేత వ్యవసాయ శాస్త్ర పరిశోధనలో ద్రుతగతిలో వెలిగిన కొందరి కృషిని గురించి ముచ్చటిస్తాను.

వ్యవసాయ శాస్త్రంలో మొట్టమొదటగా పరిశోధనలు మనదేశమందు బ్రిటిష్ శాస్త్రజ్ఞులు ప్రారంభించారు. అందులో బార్బర్, చెఱకుమీద, హోవార్డు, గోధుమమీద అసమానమైన కృషి చేశారు. ఆ తర్వాత భారత శాస్త్రజ్ఞులు రంగంలోకి వచ్చారు. భారతదేశంలో చెఱకు పండించే రైతులు, పందదార మిల్లులు లేక పరిశ్రమాధినేతలు శ్రీ టి. యస్. వెంకట రామన్ అనే మహాశయునికి చేయెత్తి దండాలు పెట్టవచ్చు! కోయంబత్తూరు పరిశోధనా స్థానంలో ప్రపంచ విఖ్యాతిచెందిన కోయంబత్తూరు 419 లాంటి రకాలను సృష్టించి రైతులకానికి మేలు కలుగజేశారు. ఈరోజున భారతదేశంలో నూటికి 95 పాళ్ళ విస్తీర్ణం మేర ఈ కోయంబత్తూరు చెఱకు రకాలనే పండిస్తున్నారు. ఈ రకాలద్వారా చెఱకు దిగుబడి పాతదేశవాళీ రకాలకంటే దాదాపు నూటికి 50 పాళ్ళవరకు పెరిగింది.

లాబ్‌సింగ్ అనే శాస్త్రవేత్త పంజాబు రాష్ట్రానికి ఎల్. ఎల్. ఎన్. అనే అసమానమైన ప్రత్తి రకాన్ని అందించారు. అలాగే గుజరాతు, మహారాష్ట్ర, మదరాసు రాష్ట్రాలలో మేలైన ప్రత్తి రకాలను సృష్టించారు. చిరు ధాన్యములపై (రాగి అత్యంగారు, వరిపై శ్రీరామయ్యగారు చేసిన కృషి మరువరానిది.

పంజాబులో లయాల్పూరునందు రామ్‌ధన్ సింగ్ ఉత్తమ శ్రేణికి చెందిన గోధుమ రకాలనెన్నిక చేశారు. కేంద్ర వ్యవసాయ పరిశోధన (పూసా) సంస్థ (కొత్త ఢిల్లీ) లో డాక్టర్ బి. పి. పాల్ ఆధ్వర్యం క్రింద రస్టు (తుప్పు) తెగుళ్ళను తట్టుకొని, ఎక్కువగా దిగుబడి నీయగల ఉత్తమ గోధుమ వంగడాలను సృష్టించారు. మన దేశంలో రాక్‌ఫెల్లర్ ఫౌండేషనువారి సహాయంతో గత అరు సంవత్సరాలనుంచి చేసిన కృషి ఫలితంగా మేలైన సంకర మొక్కజొన్న సృష్టించబడ్డాయి, అలాగే ప్రస్తుత సంకర జొన్నరకాలను సృష్టించడానికి అనేక కేంద్రాలలో తగు కృషి కొనసాగించబడుతుంది. ఈ విధంగా వ్యవసాయ శాస్త్ర పరిశోధనలు, ముఖ్యంగా నూతన రకాలను సృష్టించడంలో చేసే కృషి మరీ ద్విగుణీకృతంగా సాగిపోతుంది.

మరోమాట భారతదేశంలో వ్యవసాయ పరిశోధనా కృషి సరిగా చెప్పవలసివస్తే గత అర్థశతాబ్దం నుంచే సాగించబడుతోంది. వ్యవసాయ పరిశోధనా కేంద్రాలలో మొట్టమొదటిది 1905 సంవత్సరంలో "పూసా"లో ప్రారంభింపబడింది. భారత వ్యవసాయ పరిశోధనా పరిషత్తు 1929 సంవత్సరంలో ప్రారంభించబడింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం ఆ యా పంటలపై తగు పరిశోధనలు కొనసాగించడానికి వివిధ ప్రదేశాలలో పరిశోధనా కేంద్రాలు నెలకొల్పాయి. అయితే ఇప్పుడు మరో విప్లవాత్మకమైన కృషి జరగుతుంది. ప్రతి రాష్ట్రంలోను వ్యవసాయ విశ్వవిద్యాలయాలు నెలకొల్ప బడుతున్నాయి. ఈ విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంక్రింద వ్యవసాయ శాస్త్ర పరిశోధనలు కొనసాగుటయేగాక, అపరిశోధనా ఫలితాలను రైతులకు తేలికగా, సునాయాసంగా తెలియజెప్పి, వారిచేత ఈ పద్ధతుల నవలంభింపచేసే కార్యక్రమ విధానాలను కూడా ఈ విశ్వవిద్యాలయాలు రూపొందించడానికి కృషి చేస్తాయి.

ముందుచేయవలసింది

ఇంతవరకు వ్యవసాయ శాస్త్రరంగంలో జరిగిన కృషిని పరీక్షించుకున్నపుడు మనం గర్వపడినా, మనం ఈ విషయంలో చేయవలసిన పని ముందుముందు చాలావుంది.

భారతదేశంలో వ్యవసాయం మరింత ఉచ్చదశకు పొందాలంటే నేను "15 సూత్రాల" ప్రణాళిక నొకదానిని సూచిస్తున్నాను. ఈ ప్రణాళికను అలస్యం లేకుండా, సత్వరం అమలు పరచే పక్షంలో మనం నిర్దేశించుకున్న అందనాల ప్రకారం వ్యవసాయోత్పత్తులను సాధించుకో గలం అవి:

1. మెట్ట ప్రాంతాలలో సాధ్యమైనంతవరకు కేంద్రీకరించి నీటి వనరులను కల్పించుట.

2 నత్రజని లోపంగానున్న భూములకెక్కువగా రసాయనికపుపెరువుల నందజేయుట.

3 పచ్చియాకు పైరులను పెంచుట. పచ్చిరొట్టను పొలాలకు చేయుట, కంపోస్టు ఎరువు తయారుచేసి పెరటిపొలములకు చేయుట, పట్టణ ప్రాంతాలలో తుక్కును, మల మూత్రములను జాగ్రత్తగా కూడ బెట్టి కంపోస్టు చేయుట. మొదలగునవి ఎక్కువ విస్తీర్ణం కొరకు అందజేయుట.

4 భూసార రక్షణకుగాను మొక్కల నెక్కువగా నడుమలలో నాటుట. అలాగే ఎదరికవ

సంకరజాతి మొక్కజొన్న

మిశ్రమ జాతి మొక్కజొన్న విత్తనాలు

మన దేశంలో దాదాపు ఒక కోటి ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేయబడుతున్నది. అయినా, దేశం మొత్తం మీద సాలుసరి దిగుబడి 10 కోట్ల మణుగులు మాత్రమే వుంది. అంటే, ఎకరాకు దిగుబడి దాదాపు నలభై మణుగులన్న మాట. పాశ్చాత్య దేశాలలో మొక్కజొన్న సగటు దిగుబడిలో యిది నాలుగవ వంతు. మన దేశంలో దిగుబడి యింత తక్కువగా వుండడానికి కారణం, రైతులకు మేలిరకం విత్తనాలు లభించకపోవడమే. ఇటీవల సంవత్సరాలలో వ్యవసాయ పరిశోధనల ఫలితంగా మిశ్రమ జాతి మొక్కజొన్న విత్తనాలు రూపొందించబడ్డాయి. ఈ మేలిరకం విత్తనాలను వాడుక చేస్తే, ఎకరా దిగుబడి 40 నుంచి 80 మణుగుల వరకూ వుంటుంది.

వ్యవసాయ రంగంలో జరిగిన పరిశోధనలలోగణనీయమైనది మిశ్రమజాతి మొక్కజొన్న విత్తనాలను రూపొందించడం. ఈ

ఫరమైన (వంట చెఱకు గాను) మొక్కలను వారే తమ దొడ్లలో పెంచుకొనుట.

5. రైతుల కవసరమైనంతమేర క్రిమి సంహారక మందులను తయారుచేసి, సరఫరా చేయుట.

6. ఎక్కువ ట్రాక్టర్లను తయారుచేయుట. (మోటారులకంటే మనదేశంలో ట్రాక్టర్ల అవసరత ఎక్కువగావుంది). ట్రాక్టర్లకు, అయిలింజను పంపుసెట్లకువాడే ఇంధనపొదుపునకై (డీసెలు ఆయిలు) పై కేంద్ర ప్రభుత్వంచేసే "డ్యూటీ"ని తగ్గించుట.

7. దినదినమూ పెరిగే జనాభాకు కావలసిన ఆహార సమకూర్చడానికుగాను, సముద్రంనుంచి సేకరించవలసిన ఆహారాన్ని (చేపలు వగైరా) సేకరించుట.

8. వ్యవసాయ వస్తువులు (బంగారు దుంపలు, పండ్లు, చేపలు) చెడిపోకుండా చేయడాని కవసరమైన "శీతల" కేంద్రాలను విరివిగా నెలకొల్పుటకు (Refrigeration-or cold. Storage centers) తగు ప్రోత్సాహమిచ్చుట.

9. ఎద్దుల భారాన్ని తగ్గించేందుకు కృషి చేయుట.

10. పశుగు నిర్మూలన చేయుట.

11. పశికలుగానున్న కమతాలను పీకీకరణ చేయుట.

12. గోధుమలకు, వరి ధాన్యానికి రైతుకు నష్టం లేకుండా కనీసధరను నిర్ణయించుట.

13. వ్యవసాయ విస్తరణ శాఖను పునర్నిర్మించుట. ఇప్పుడు సమితులలో పనిచేయుచున్న గ్రామ సేవక్‌కు ఒక వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాన్నే అప్పజెప్పుట.

14. ప్రతి ఉద్యోగికి, ప్రతి సంస్థకు వ్యవసాయాభివృద్ధికిగాను, చేయవలసిన పనిని నిర్ణయించి, చేయలేని వారికి తగు శిక్షణ నిచ్చుట, ఎక్కువగా చేయకలిగిన వారికి తగు ప్రోత్సాహమ నిచ్చుట.

15. రైతు కెప్పటికప్పుడు తగు సమాచారాన్ని అందచేసి, అతణ్ణి పరిపూర్ణమైన వ్యవసాయదారునిగా తయారు చేయుట.

పైన వివరించిన కార్యక్రమంలో ఒక్కొక్క సూత్రాన్ని ఏ విధంగా, ఎలా అమలు పరచుటకు వీలౌతుందో ఇపుడు వివరిస్తాను.

("యోజన" పత్రిక సౌజన్యంతో)

(సశేషము)

నదీ లోయల ప్రాంతాలలో భూసార రక్షణ కృషి

వ్యర్థమయిపోయే భూములలోని సారం పోకుండా తగిన రక్షణలు కల్పించడం మనజలాశయాలలో వండ్రు పేరుకుపోకుండా నిరోధించడం, ఆహారోత్పత్తుల పెంపుదల కృషి దృష్ట్యా అత్యవసరమైనాయి. భూములను శాస్త్రీయ పద్ధతిలో వినియోగించడం, భూసారాన్ని కాపాడడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. భూసారం ఎక్కువగా నష్టమౌతున్న సందర్భాలలోను, దాని ఫలితంగా పైపొరలోని సారం కొట్టుకుపోయిన సందర్భాలను చక్కబరచడాని కృషి జరుగుతుంది.

సమస్య పుట్టుపూర్వోత్తరాలు

నదీ లోయ ప్రాజెక్టుల ఆరగాణి ప్రాంతాలు సాధారణంగా పర్వత ప్రాంతాలలోనే వుంటాయి. అక్కడ భూసారం ఎక్కువ నష్టమౌతుంది. గతంలో విస్తారంగా చెట్లు పడిపోయినందున, పశువుల మేతకు వత్తిడి పెరిగినందున, పంటల మార్పిడి అమలులో వున్నందున ఆరగాణి ప్రాంతాలలో భూసారం ఎక్కువ నష్టం కావడం సంభవించింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ప్లానింగ్ త్వరత్వరగా జరుగుతున్నందున, జనాభా పెరుగుదల సాధక రకరకాల ప్రాజెక్టులు ఎక్కువగా నిర్మించబడుతున్నందున ఆరగాణిలో భూసార రక్షణ కృషిపట్ల లోగడ ఎక్కువ శ్రద్ధ వహించ నందున, వాగులలో, ఏళ్ళలో మట్టి కొట్టుకు పోకుండా నిలుపుచేసి జలాశయాలను పరిశుద్ధంగా వుంచడం అత్యవసరమైంది.

ఉపనదులు, వాటి నుంచి చిలే ఏళ్ళలో రంధ్రు మట్టి ఎక్కువగా వుంటుంది. వాటి ముఖ ద్వారాలను విమానాలద్వారా పొటోలు తీసి వంధ్రు మట్టినీ, ప్రవాహాన్ని కొంత చేసి భూసార రక్షణ పథకాలను పథకాలవారీగా తయారు చేయాలి. సుమారు 25 ప్రాజెక్టులకు (వాటి ఆరగాణి ప్రాంతం మొత్తం 265,000 చదరపు మైళ్లు, అట్టి కార్యక్రమాన్ని తయారు చేయాలి. అంటే సుమారు 30,000 చదరపు మైళ్ళ ప్రాంతంలో భూసార రక్షణ చర్యలు అమలు జరపాలన్న మాట.

ఈ విషయంలో మొదటిప్రణాళికా కాలంలో ఏమీ జరగలేదు. ద్వితీయ ప్రణాళికా కాలంలో ఈ కృషి రాష్ట్ర ప్రణాళికలలో భాగంగా నిర్వహించబడింది. దామోదర లోయ, భాక్రా, మాన్‌ఖండ్, హీరాకుడ్, చంబల్ లోయలలో 218 చదరపు మైళ్ళ ప్రాంతంలో మాత్రం భూసార రక్షణ చర్యలు అమలు జరిపారు. వీలోటులగా వున్న భూమిలో అడవుల పెంపకం, వాలు గట్ల నిర్మాణం మొదలైనవి నిర్వహించబడ్డాయి.

14 నదీ లోయ ప్రాజెక్టుల ఆరగాణి ప్రాంతాలలో కేంద్ర పథకాల క్రింద భూసార రక్షణ చర్యల నిర్వహణకుగాను తృతీయ ప్రణాళిక క్రింద రూ. 1100 లక్షలు కేటాయించారు. ఈ పథకాల క్రింద దాదాపు 1025 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో భూసార రక్షణ చర్యలు నిర్వహించబడితాయి. వివిధ భూసార నిర్ణయం, భూ వినియోగ పరిశీలన అఖిల భారత సంస్థ భాక్రా, చంబల్, మాన్‌ఖండ్, హీరాకుడ్, తుంగభద్ర, కుందా ప్రాజెక్టుల ఆరగాణి ప్రాంతాలలో సమగ్ర భూసార సర్వే కార్యక్రమం నిర్వహిస్తోంది. దామోదర లోయ సంస్థ కూడా భూసార సర్వే కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇంతవరకు దాదాపు 11 వేల చదరపు మైళ్ళ విస్తీర్ణంలో భూసార సర్వే కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. తృతీయ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలోను దాదాపు రూ. 245 లక్షల వ్యయంతో ఇంచుమించు 240 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో భూసార రక్షణ చర్యలు నిర్వహించబడ్డాయి. 1963_64 లో రూ. 235 లక్షల ఖర్చుతో దాదాపు 200 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో భూసార రక్షణ చర్యలు నిర్వహించబడతాయి. సుమారు వెయ్యి చదరపు మైళ్ళ విస్తీర్ణంలో భూసార రక్షణ చర్యలు నిర్వహించబడాలని తృతీయ ప్రణాళిక నిర్దేశిస్తోంది. అంటే, ప్రణాళిక ఆఖరి రెండు సంవత్సరాలలోనూ ఇంచుమించు దాదాపు 600

(మిగతా 5 వ పేజీలో)

(మిగతా 2 వ పేజీలో)



తణుకు అరటి పరిశోధనా కేంద్రంలోని తోటలో అరటి మొక్కల మధ్యగల ఖాళీ స్థలాలలో అనాస పలడించడానికి పరిశోధనలు చేస్తున్నారు

రెండు దశాబ్దాలుగా
ఆంధ్రుల అభిమాన నటుడు
నటసామ్రాట్
శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు
విజయవంతమైన విదేశ పర్యటన
గావించి విచ్చేసిన సందర్భములో
మా అభినందనలు

శ్రీ మారుతి సినిమా,
శ్రీనివాస మహల్,
విజయవాడ.

హైదరాబాద్‌లో చలనచిత్ర పరిశ్రమ

అభివృద్ధికి తాను పూర్తిగా సహకరించగలనని శ్రీ ఎన్. టి. రామారావు హామీ

చిత్రాలలో నటించే నిమిత్తం హైదరాబాద్ రావడానికి తనకు అభ్యంతరం లేదని స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 28—

చలనచిత్రాలలో నటించే నిమిత్తం తాను హైదరాబాద్ రావడానికి ఎట్టి అభ్యంతరం లేదని ప్రముఖ ఆంధ్ర సినీనటుడు శ్రీ ఎన్. టి. రామారావు నే డిక్కడ చెప్పారు.

ఇక్కడ ప్రెస్ క్లబ్ సభ్యుల సమావేశంలో శ్రీ రామారావు మాట్లాడుతూ ఇక్కడ నిర్మించే ఏ చిత్రంలోనైనా నటించే నిమిత్తం మద్రాసు నుంచి రావడానికి ప్రతి నెల 15 రోజులు కేటాయించుకొనగలనని తెలియజేశారు.

శ్రీ రామారావు ఇంకా ఇలా పేర్కొన్నారు :

"హైదరాబాద్‌లో ఒక "ఎస్టేట్" కొని, సినిమా థియేటర్లను కూడా నిర్మించాలని సంకల్పించడంలో గల ఉద్దేశం నేను కాలక్రమంలో ఇక్కడ స్థిరనివాసం ఏర్పరచుకొనడమే. ఆంధ్ర రాజధాని నగరంలో చలనచిత్ర పరిశ్రమను అభివృద్ధి చేయాలని సంకల్పించడం ముదావహం.

"అయితే ఫిలిం పరిశ్రమ అంటే నటులతోను, హీరోలతోను కూడినది మాత్రమే కాదు. ఈ పరిశ్రమలో ఇంకా పెక్కుమంది వున్నారు. నిర్మాతలు, దర్శకులు, సాంకేతిక నిపుణులు, సాంకేతిక పనివారు వీరందరు ఫిలిం పరిశ్రమాభివృద్ధికి తోడ్పడుతున్నవారే. అన్ని హంగులతో పెద్ద సంఖ్యలో చిత్ర నిర్మాణం ప్రారంభించడానికి ముందు స్టూడియోలను అభివృద్ధి చేయడంతోపాటు ఇంకా అనేక కార్యక్రమాలను నిర్వహించవలసి వుంటుంది.

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 30 లక్షల రూపాయల వ్యయంతో ఇక్కడ స్టూడియోను నిర్మించాలని కోరుతున్నాను.

"హైదరాబాద్‌లో పెద్దయెత్తున చిత్ర నిర్మాణం జరగడానికి ముందు స్టూడియో సౌకర్యాలు కలిగించడం ప్రభుత్వ కర్తవ్యం.

"నేను సంవత్సరానికి 20 చిత్రాలలో నటించడానికి అంగీకరిస్తున్నాను. కాని హైదరాబాద్‌లో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధిని కాంక్షించి నేను నటించదలచిన చిత్రాల సంఖ్యను 25 వరకు పెంచుకున్నాను.

"హైదరాబాద్‌లో స్టూడియోలను నిర్మించవలసిందిగా మద్రాసులో వున్న నా మిత్రులను ఒప్పించడానికి ప్రయత్నిస్తాను.

"70 మిల్లిమీటర్ల థియేటర్‌ను ఇక్కడ నిర్మించడానికి తలపెట్టాను.

"ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి థియేటర్‌లలో ఇదే మొదటిది కాగలదు. ఇండియాలోనే ఉత్తమమైన థియేటర్‌గా దీనినిరూపొందించడానికి కృషి చేస్తాను.

"హైదరాబాద్‌లో రెండు సినిమా థియేటర్లను నిర్మించాలని ప్రస్తుతం నేను సంకల్పించాను. ఒకటి పైన చెప్పిన విధంగా 75 మిల్లిమీటర్లతోను రెండవది 35 మిల్లిమీటర్లతోను నిర్మించదలచాను. రెండు థియేటర్లకు ఎయిర్ కండిషన్ సౌకర్యాలు వుంటాయి. 180 దుకాణాలతో నాలుగు అంతస్థుల భవనాన్ని నిర్మించదలచాను. ఈ భవనంలో నా నివాసాన్ని కూడా ఏర్పాటుచేసుకుంటాను. ఈ రెండు థియేటర్లు, నాలుగు అంతస్థుల భవనం, నగర మధ్య భాగంలోవున్న ఆబిడ్స్‌లోనే నిర్మించబడతాయి. వీటికి కావలసిన స్థలాన్ని ఇది వరకే కొనుగోలు చేశాను. ఈ మొత్తానికి నిర్మాణ వ్యయం 64 లక్షల రూపాయ లవుతుంది.

"35 మిల్లి మీటర్ల థియేటర్‌లో తెలుగు చిత్రాలు మాత్రమే ప్రదర్శింప బడతాయి. 70 మిల్లి మీటర్ల థియేటర్‌లో ఇంగ్లీషు, ఇతర విదేశ చిత్రాలు ప్రదర్శింపబడతాయి.

హైదరాబాద్‌లో కొత్త పరిశ్రమను అభివృద్ధి చేయాలని నిశ్చయించుకొనడం స్వల్ప విషయం కాదు. దీనిలో అనేక ఆర్థిక సమస్యలు ఇమిడి వుంటాయి. చలన చిత్ర పరిశ్రమపై ఆధారపడిన వందలాది కుటుంబాలు వున్నవి. అందుచేత ఈ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి సంకల్పించి ఎట్టి చర్యను తీసుకున్నా అది సమర్థంగాను, సక్రమ పద్ధతిలోను వుండాలి.

"నేను హైదరాబాద్‌కు రావడంలో ఎవరికి ఎట్టి సందేహాలు వుండనక్కరలేదు. రామరాష్ట్రాభివృద్ధి సాధనలో సభ్యుల సహకారాన్ని రావుతో చిత్రం తీయాలంటే మద్రాసే తానవనవరం లేదు. హైదరాబాద్‌లో కూడా తీయవచ్చు."

ఒక విలేకరి ఇలా ప్రశ్నించారు :

"నటనా కౌశల్యం పుట్టుకతో వస్తుందా? లేక సాధనతో వస్తుందా?"

"నటుని విషయంలో మీరు చెప్పినవి రెండూ వుండాలి. ఒక వ్యక్తి తాను ఉత్తమ నటుడు కావడానికి జన్మతః వచ్చిన ప్రతిభా విశేషాలతోపాటు నిరంతర కృషి కూడా వుండాలి.

"వైవిధ్యం గల పాత్రలంటే మక్కువ"

"నాకు వైవిధ్యం గల పాత్రలంటేనే ఎక్కువ మక్కువ. ఒకే చిత్రంలో రామరావణ పాత్రలు నటించడ మంటే నా కెంతో ఇష్టం. ఈ లక్ష్యాన్ని సాధించే వుద్దేశంతో నేను "రామ పట్టాభిషేకం" అనే చిత్రాన్ని స్వయంగా నిర్మించాలని సంకల్పించాను.

"నేను తెలుగు గడ్డకు చెందినవాడిని. తెలుగు ప్రజల కష్టసుఖాలే నా మనసులో మెదులుతాయి. ఆంధ్ర ప్రజల సందేశమునకే ఏ పని చేయమన్నా నేను సిద్ధమే.

"నేను మద్రాసు వెళ్ళింది నటించడానికి, ధనార్జనకు. కాని నా అనుబంధం ఆంధ్ర ప్రజలతోనే వున్నది.

"హైదరాబాద్‌లో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి నా శక్తివంచన లేకుండా తోడ్పడతాను. ఈ ప్రయత్నం ఫలించాలని కోరుతున్నాను."

ఆంధ్ర యూనివర్శిటీ-యూనివర్శిటీకళాశాలలు

అప్లైడ్ ఎకనమిక్స్‌లో ఎం. ఎ. డిగ్రీ కోర్సు (2 ఏండ్లు)

వాల్తేరు, యూనివర్శిటీ కళాశాలలోని కోపరేషన్ మరియు అప్లైడ్ ఎకనమిక్స్ డిపార్ట్‌మెంట్‌లో 1964 జూలై ఒకటవ తేదీ నుంచి ప్రారంభించనున్న అప్లైడ్ ఎకనమిక్స్ (రెండేండ్లు) లో ఎం. ఎ. డిగ్రీ కోర్సులో ప్రవేశానికి బి. ఎ. లేదా బి. కాం. లేదా బి. ఎ. (ఆనర్స్) లేదా ఎం. ఎ. లేదా ఎం. కాం. లేదా ఎం. బి. ఎ. డిగ్రీ పరీక్ష, బి. ఎస్ సి, లేదా ఎం. ఎస్ సి. (అగ్రికల్చర్) ఈ యూనివర్శిటీలో న్యాయశాస్త్రంలో బ్యాచులర్స్ డిగ్రీ లేదా అందుకు సమానంగా గుర్తింపబడిన మరొక యూనివర్శిటీ డిగ్రీలో కృతార్థులయిన అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎకనమిక్స్‌లో ప్రథమ మరియు ద్వితీయ శ్రేణి డిగ్రీ కలవారికి ప్రాముఖ్య మివ్వబడును.

సబ్జక్టులు :

పార్టు I : (ఎ) ఎకనమిక్స్ ఎనాలిసిస్, (బి) మనీ, బ్యాంకింగ్ అండ్ ఇంటర్నేషనల్ ట్రేడ్, (సి) వర్కిక్ ఎకనమిక్స్ (డి) ఎకనమిక్ డెవలప్‌మెంట్ అండ్ ఎకనమిక్ ప్లానింగ్,

పార్టు II : I. అగ్రికల్చరల్ ఎకనమిక్స్ (అర్గనైజేషన్, ప్రొడక్షన్, అండ్ ప్రైసెస్.) II. అగ్రికల్చరల్ ఎకనమిక్స్ (డెవలప్‌మెంట్ అండ్ ప్లానింగ్). (జి) అగ్రికల్చరల్ స్టాటిస్టిక్స్ (హెచ్) థియరీ అండ్ ప్రాక్టిస్ ఆఫ్ కోవరేషన్ (ఐ) సోషల్ చేంజ్ అండ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్.

ఇవి గాక విద్యార్థులు ప్రాజెక్టు నివేదిక సమర్పించవలసి వుంటుంది. మరి యు మౌఖిక పరీక్ష వుంటుంది.

ప్రిన్సిపాల్ ఆంధ్రయూనివర్శిటీ కాలేజెస్, వాల్తేరు వారికి పోస్టల్ ఆర్డర్ ద్వారా రు. 1/— చెల్లించి, దానితోపాటు 9" × 4" సైజుగల తగినన్ని స్టాంపులు అంటించిన స్వీయ చిరునామా గల కవరు పంపిన, దరఖాస్తు పత్రాలు పొందవచ్చును.

దరఖాస్తులు స్వీకరించే గడువు 1964 జూన్ 25వ తేదీ వరకు వున్నది.

జి. గోపాలరావు,
ప్రిన్సిపాల్.
యూనివర్శిటీ కళాశాలలు, వాల్తేరు.

"బ్రహ్మానందరెడ్డి ఎన్నిక హర్షణీయం"

శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాద్, జూన్ 28— కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయిన తర్వాత శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ శ్రీ బ్రహ్మానంద రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకొనడం తన జీవితంలో జరిగిన మహత్తరమైన, సంతోషదాయకమైన సంఘటన అని అన్నారు.

(శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నిక వార్తను "ఆంధ్రజ్యోతి" నిన్ననే ప్రచురించింది. ఆ సందర్భంలో శ్రీ సంజీవరెడ్డి ప్రసంగాన్ని ఈ దిగువ పొందుపరుస్తున్నాము—ఎడిటర్)

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగం

తనను ప్రశంసిస్తూ సభ్యులు చేసిన ప్రసంగాలకు శ్రీ సంజీవరెడ్డి సమాధానమిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకొనడం తన జీవితంలో జరిగిన మహత్తరమైన, సంతోషదాయకమైన సంఘటన అని అన్నారు.

గత కొన్ని సంవత్సరాలుగా సభ్యులు ఐకమత్యంతో వ్యవహరిస్తూ పార్టీని పటిష్ఠం చేస్తున్నారని, రాబోయే రెండున్నర సంవత్సరాలు కూడా వారు ఇదేవిధమైన ఐకమత్యాన్ని ప్రదర్శించగలరని తాను విశ్వసిస్తున్నానని ఆయన చెప్పారు.

స్థానికసంస్థల నియోజక వర్గాల నుంచి 12 మంది కాంగ్రెస్ సభ్యులు, అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి అరుగురు కాంగ్రెస్ సభ్యులు ఎన్నిక కావడం పార్టీలోని క్రమశిక్షణకు నిదర్శనమని ఆయన అన్నారు.

దేశపరిస్థితి దృష్ట్యా ఐకమత్యంగా వుండడం చాలా అవసరమని. అనైక్యత పార్టీని దెబ్బతీయగలదని సభ్యులు గ్రహించి వ్యవహరించడం తన కెంతో సంతోషంగా వున్నదని ఆయన చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి కార్యదక్షుడని, సహృదయుడని, ఆయన పాలనక్రింద రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందగలదని తాను ఆశిస్తున్నానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

మనలో మంచివారు కూడా వున్నారని నిరూపించడానికి, ఒక ఆదర్శాన్ని సృష్టించడానికి మూడున్నర నెలల క్రితం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చానని ఆయన చెప్పారు.

రాష్ట్రాలు బలవత్తరంగా వుంటే నే కేంద్రంలో సుస్థిరత్వం పుటుందని ఆయన పేర్కొన్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డిని బలపరచడమంటే సభ్యులు తమను తాము బలపరచుకొనడమేనని ఆయన అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ సభ్యులు తనను లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నుకొనడం ఎక్కువ బలాన్ని, రావుతో చిత్రం తీయాలంటే మద్రాసే తానవనవరం లేదు. హైదరాబాద్‌లో కూడా తీయవచ్చు."

ఒక విలేకరి ఇలా ప్రశ్నించారు :

"నటనా కౌశల్యం పుట్టుకతో వస్తుందా? లేక సాధనతో వస్తుందా?"

"నటుని విషయంలో మీరు చెప్పినవి రెండూ వుండాలి. ఒక వ్యక్తి తాను ఉత్తమ నటుడు కావడానికి జన్మతః వచ్చిన ప్రతిభా విశేషాలతోపాటు నిరంతర కృషి కూడా వుండాలి.

"నేను తెలుగు గడ్డకు చెందినవాడిని. తెలుగు ప్రజల కష్టసుఖాలే నా మనసులో మెదులుతాయి. ఆంధ్ర ప్రజల సందేశమునకే ఏ పని చేయమన్నా నేను సిద్ధమే.

"నేను మద్రాసు వెళ్ళింది నటించడానికి, ధనార్జనకు. కాని నా అనుబంధం ఆంధ్ర ప్రజలతోనే వున్నది.

"హైదరాబాద్‌లో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి నా శక్తివంచన లేకుండా తోడ్పడతాను. ఈ ప్రయత్నం ఫలించాలని కోరుతున్నాను."

తోట్లవల్లూరులో అగ్నిప్రమాదం

విజయవాడ, జూన్ 28 —ఇక్కడకు 30 మైళ్ళలోని తోట్లవల్లూరులో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో జిల్లాపరిషత్ హైస్కూల్‌కు చెందిన రెండు తాటాకుపెట్లు నష్టపడినట్టు, విజయవాడ ఫైర్ ఆఫీసర్ ద్వారా తెలుస్తున్నది.

విజయవాడ నుంచి అగ్నిమాపక దళాలు వెంటనే ప్రమాద స్థలానికి వెళ్ళి మంటలను అదుపులోకి తెచ్చాయి. ఒక షెడ్ పూర్తిగా థిన్నీ పటల మయింది. మరొక షెడ్ కొంతవరకు దగ్ధమయినది. ప్రమాదకారణం తెలియలేదు.

శ్రీ సి. కె. గోవిందన్ నాయర్ మృతి

కాలికట్, జూన్ 27—పార్లమెంటు సభ్యుడు, కేరళప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ సి. కె. గోవిందన్ నాయర్ హృద్రోగంవల్ల నే డిక్కడ మరణించారు.

ఆయన నేటి మధ్యాహ్నమే తెళ్ళిచేరి నుంచి ఇక్కడికి వచ్చారు.

ఆంధ్ర ప్రాంతంలో పంట కాలువల తవ్వకం

రైతులు సొంత ఖర్చుతో చేపట్టడానికి వీలుగా అసెంబ్లీలో బిల్లు ప్రతిపాదన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 27—

నీటి పారుదల పథకాలక్రింది ఆయకట్టులలోని కాలువల నిర్మాణానికి, నిర్వహణకు ఉద్దేశించిన ఒక బిల్లును నేడు అసెంబ్లీలో ప్రతిపాదించారు. దీనివల్ల ఆంధ్రలోని రైతులుకూడా సొంత ఖర్చులపై పంట కాలువలను త్రవ్వుకొని నిర్వహించవలసి వుంటుంది.

రైతులు ఇందుకు విఫలమయిన పక్షంలో ప్రభుత్వమే కాలువలను త్రవ్వించి, అందుకయిన ఖర్చును, రైతుల దగ్గర నుంచి రాబట్టుతుంది.

రైతులే సొంతంగా కాలువలను నిర్మించి నిర్వహించడానికి వీలుగా తెలంగాణాలో ఇది వర్తకే ఒక చట్టం అమలులో వున్నది. కాని ఆంధ్ర ప్రాంతంలో మాత్రం ఇంతవరకు అలాంటి చట్టం లేదు.

అతి వ్యయ ప్రయాసలతో ప్రాజెక్టులు నిర్మాణం పూర్తిఅయినా నీటి పారుదల సౌకర్యాల వినియోగం తక్కువగా వుండడంవల్ల ఆయకట్టు అభివృద్ధి దెబ్బతిన గలదని భావించడం జరిగింది. అందువల్ల అలాంటి దేమీ జరుకకుండా నివారించడానికి ఈ బిల్లును ప్రతిపాదించారు.

కలెక్టరు ఉత్తరువులను, నిర్ణయాలను తిరగదోడే అధికారాన్ని ప్రభుత్వానికి, రెవిన్యూ బోర్డుకు యివ్వడానికి ఉద్దేశించిన ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ రికవరీ చట్టం సవరణ బిల్లును కూడా నేడు అసెంబ్లీలో ప్రతిపాదించారు.

అభ్యంతర ప్రదర్శనల నిషేధానికి సంబంధించిన 1956 సంవత్సరపు చట్టాన్ని సవరించడానికి మరొక బిల్లు ఉద్దేశించబడింది. దీనివల్ల ఒక యింటినిగాని, ఒక ప్రాంతాన్ని కాని సోదా చేయడానికి, వస్తువులను స్వాధీనంచేసికొనడానికి ఇన్‌స్పెక్టర్ హోదాకు మించిన పోలీసు అధికారులకు మాత్రమే మెజిస్ట్రేటు అధికార మివ్వడానికి వీలవుతుంది.

శ్రీ భరద్వాజ ఆయుర్వేద కోపరేటివ్ ఫార్మశీ

తెనాలి, జూన్ 28—స్థానిక శ్రీ భరద్వాజ ఆయుర్వేద కోపరేటివ్ ఫార్మశీ మహాసభ శ్రీ ముదుగు విశ్వేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై యీ క్రిందివారిని పాలక వర్గంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

శ్రీ కె. రెడ్డెన్న ఛాదరి (ప్రెసిడెంటు) డాక్టర్ బొమ్మా జితేంద్ర (వైస్‌ప్రెసిడెంటు) మరికొందరు డైరెక్టర్లు.

మంత్రివర్గం రాజీనామా సమస్య

న్యాయశాస్త్ర నిపుణులు ఇంకా పరిశీలిస్తున్నారట

హైదరాబాద్, జూన్ 27—కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కొత్త నాయకుని ఎన్నిక తర్వాత ప్రస్తుత మంత్రివర్గం రాజీనామా ఇవ్వాలా, లేదా అన్నవిషయాన్ని న్యాయశాస్త్ర నిపుణులు ఇంకా పరిశీలిస్తున్నారని ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి నే డిక్కడ విలేకరులకు తెలియజేశారు.

శ్రీ కామరాజ్ మద్రాసు సందర్శన కార్యక్రమం రద్దు

న్యూఢిల్లీ, జూన్ 28 — కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ వచ్చేనెల రెండవ తేదీన మద్రాసు సందర్శించే కార్యక్రమాన్ని రద్దు చేసుకొన్నారు.

ఇప్పుడు రూపొందించిన కార్యక్రమం ప్రకారం ఆయన వచ్చే నెల ఒకటవ తేదీన కలకత్తా వెడతారు. తిరిగి అమరుసాడు ఢిల్లీకి వస్తారు. పంజాబ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక దృష్ట్యా శ్రీ కామరాజ్ మద్రాసు ప్రయాణాన్ని రద్దు చేసుకొన్నారు.

మహారాష్ట్ర జమైత్ ఉలేమా అధ్యక్షుడు మౌలానా హకీమ్ అజ్మల్ ఖాన్ జూలై 29 వ తేదీన బొంబాయిలో మరణించారు.

విజయవాడలో పోటీ కమ్యూనిస్టు పార్టీ సదస్సు

బహిరంగసభలను, ప్రదర్శనలను నిషేధించగలమని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జూన్ 27—జులై 7 నుంచి 13 వరకు విజయవాడలో జరగనున్న అతివాద కమ్యూనిస్టు పార్టీ సదస్సు సందర్భంలో ప్రదర్శనలు, బహిరంగ సభలు జరగకుండా నిర్బంధాలను విధించగలమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నే డిక్కడ పత్రికల వారితో చెప్పారు.

ఇటీవల అక్కడ జరిగిన దహనకాండ దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నదని ఆయన అన్నారు.

అక్కడ సదస్సు జరుపుకొనడానికి ప్రభుత్వం అభ్యంతరం చెప్పజాలనప్పటికీ, వారు తమ సమావేశాన్ని విజయవాడ నుంచి మరొక చోటుకు వాయిదా వేసుకొనడం మంచిదని ఆయన అన్నారు.

ఆ సదస్సు జరిగే కాలంలో భద్రతా చర్యలను తీవ్రతరం చేయగలమని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

పంజాబు ముఖ్యమంత్రి పదవికి ఎన్నిక వ్యవహారం

చండీఘర్‌లో తిరిగి శ్రీ స్వర్ణసింగ్ చర్చలు

చండీఘర్, జూన్ 27—పంజాబు ముఖ్యమంత్రి పదవికి లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులలో అధిక సంఖ్యాకులకు ఆమోదయోగ్యుడైన వ్యక్తిని నిర్ణయించడంకోసమై కేంద్ర మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నే డిక్కడ తిరిగి తన చర్చలు ప్రారంభించారు.

నేడు 30 మంది శాసన సభ్యుల అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత శ్రీ స్వర్ణసింగ్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ నాయకత్వ సమస్యా పరిష్కారానికి ఉత్తమ మార్గాలేవన్న విషయాలలో తాను వారి అభిప్రాయాలు తెలుసుకున్నానన్నారు.

తాను రేపటి వరకు చండీఘర్‌లో వుండగలనని ఆయన అన్నారు.

ఈ సాయంత్రంగాని, రేపుగాని తాను పార్టీలోని వివిధ పక్షాల నాయకుల సమావేశాన్ని ఏర్పాటుచేసి గత రెండు మూడు రోజులలో వారి కృషిలో కలిగిన అభివృద్ధిని గురించి తెలుసుకోవదలచినట్లు ఆయన చెప్పారు.

సాధ్యమైనంత త్వరలో ఈ కృషిని పూర్తి చేయాలన్నది తన అభిప్రాయమన్నారు.

నేటి సాయంత్రానికి మరి 60. లేక 70 మంది శాసన సభ్యుల అభిప్రాయాలను తాను తెలుసుకొనగలనని ఆశిస్తున్నట్టు స్వర్ణసింగ్ తెలిపారు.

సర్దార్ దర్బారాసింగ్ వర్గంవారు తాము దర్బారాసింగ్ అభ్యర్థిత్వాన్నే బలపరుస్తున్నట్టు స్వర్ణసింగ్ చెప్పారని, అయితే ఆయన అభ్యర్థిత్వాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్టు కైరాన్ వర్గంవారు చెప్పారని తెలియచ్చింది.

పౌర విమానాశ్రయాధికారుల సమ్మె కారణంగా నిలిచిపోయిన విమానం రాకపోకలను పునరుద్ధరించడానికి మొత్తం ఫ్రాన్సులో విమానం రాకపోకలను నిర్వహించే బాధ్యతను జూన్ 26వ తేదీన సైన్యానికి అప్పగించినట్టు పారిస్ వార్త.

ప్రతి రాష్ట్రంలో ఆహార ధాన్యాలకు గరిష్ఠ ధరలు

టోకు, చిల్లర వర్తక స్థాయిలలో నిర్ణయించనున్నట్టు సుబ్రహ్మణ్యం సూచన

న్యూఢిల్లీ, జూన్ 28—

ప్రతి రాష్ట్రంలోను బియ్యం, గోధుమలకు టోకు, చిల్లరస్థాయిలో గరిష్ఠ ధరల నిర్ణయం జరుగవచ్చునని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మొన్న ఇక్కడ ముగిసిన ముఖ్యమంత్రుల సమావేశంలో సూచించినట్టు తెలియవచ్చింది.

వివిధ రాష్ట్రాలలో బియ్యం, గోధుమలకు గరిష్ఠ ధరలు నిర్ణయించే దృష్టితో వెంటనే శాస్త్రీయ పద్ధతిలో పరిశోధన నిర్వహించాలని ముఖ్యమంత్రుల మహాసభ నిర్ణయించింది.

ఈ గరిష్ఠ ధరలకు మించిన ధరకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రులకు శ్రీసుబ్రహ్మణ్యం సూచించినట్టు తెలుస్తున్నది.

"నారు సంబంధించినంత వరకు బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడానికి, నిల్వలు దాచివేయకుండా చూడడానికి, తీవ్ర చర్యలు తీసుకొనడానికి నేను సిద్ధంగా వున్నాను" అని శ్రీసుబ్రహ్మణ్యం చెప్పినట్టు తెలియవచ్చింది.

ముఖ్యమంత్రులు ఈ విషయంలో కృత నిశ్చయంతో వ్యవహరించినట్టయితే ఆహార ధాన్యాల వాణిజ్యం సక్రమ పథంలో పడగలదనడంలో తనకెట్టి సందేహంలేదని ఆయన చెప్పారు.

సమాజాన్ని కష్టపెట్టి తద్రూపంగా లాభాలార్జించడానికి యత్నించే బ్లాక్ మార్కెట్ దారులు, నిల్వలు దాచివేసే వర్తకుల చర్యలను అరికట్టడం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు అసాధ్యంఏమీకాదని. అయితే. వారు ఎంతటి ధనవంతులైన, ఎంత పెద్ద హోదాలోవున్నా. అక్రమంగా ప్రవర్తించి నట్టయితే వెంటనే శిక్షించాలని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నట్టు విశ్వసించబడుతున్నది.

వచ్చే పంటకాలంలోగా ప్రభుత్వం ఆహార ధాన్యాలు కొనుగోలు చేయడం వంటి దీర్ఘకాలిక చర్యలను తీసుకోవాలని, ఈ విధానాలను అమలు జరపడంలో పెక్కు చిక్కులు కలవని, వీటన్నింటిని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకొనబడ గలవని ఆయన చెప్పారు.

ఆహార, వ్యవసాయ శాఖ పరిపాలన విషయంలో తాను బాధ్యత వహించగలనని శ్రీ సుబ్రహ్మణ్యం ముఖ్యమంత్రుల మహాసభ ముందు ప్రకటించారు.

సోషలిజం, ప్రజాస్వామ్యంపై భువనేశ్వర్ తీర్మానం మీద దేబర్ కమిటీ సమర్పించిన నివేదికను గురించి ప్రస్తావించిన అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యం పై విధంగా ప్రకటించినట్టు తెలుస్తున్నది.

వ్యవసాయోత్పత్తి లక్ష్యాలను సాధించడంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వ్యవసాయ శాఖ మంత్రులు బాధ్యత వహించాలని దేబర్ కమిటీ సూచించింది.

ఈ కమిటీలో సభ్యుడుగా తాను ఈ విషయంలో

(మిగతా 2 వ పేజీలో)

బెర్లిన్, జూన్ 27— పశ్చిమ జర్మనీ ప్రెసిడెంట్ ఎన్నికను పశ్చిమ బెర్లిన్‌లో నిర్వహించడంపై తూర్పు జర్మనీ విదేశాంగశాఖ నిన్న మూడు పశ్చిమ రాజ్యాలకు నిరసన తెలియజేసింది.

పురపాలక సంఘాలకు కార్యనిర్వాహక వర్గాలు

సమగ్ర మునిసిపాలిటీల బిల్లులో అవకాశం

("ఆంధ్ర జ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 27—

సమగ్రమైన మునిసిపాలిటీల బిల్లుక్రింద రాష్ట్రంలోని వివిధ మునిసిపాలిటీలకు ఎగ్జిక్యూటివ్ కమిటీలను నియమిస్తారు. మునిసిపల్ చైర్మన్‌కు గౌరవ వేతనాన్ని చెల్లిస్తారు. ఈ బిల్లును పరిశీలించిన జాయింట్ సెలెక్ట్ కమిటి తన నివేదికను నేడు అసెంబ్లీకి అందజేసింది.

ఈ బిల్లు రీత్యా మునిసిపల్ కమిషనర్‌ను ఇక నుంచి కార్యదర్శిగా వ్యవహరిస్తాడు. ఆర్థికాయిక పరిస్థితిలో అవసరమైన మొత్తాలను ఖర్చుపెట్టే అధికారాన్ని చైర్మన్‌కు సంక్రమింపజేస్తారు.

చైర్మన్ ఎన్నిక జరిగిన 15 రోజులలోగా ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటవుతుంది పన్నుల సేకరణ, మునిసిపల్ కార్యాలయం నిర్వహణ, అక్రమ అక్రమణదారుల తొలగింపు మొదలయిన వాటి మినహా ఇతర విషయాలకు సంబంధించిన కౌన్సిల్ తీర్మానాలను ఈ కమిటీ అమలు జరుపుతుంది.

కమిటీలో ముగ్గురు నుంచి ఏడుగురివరకు సభ్యులు వుంటారు.

చైర్మన్‌లకు 150 రూపాయలనుంచి 250 రూపాయలవరకు గౌరవ వేతనాలను యివ్వాలని, కౌన్సిలర్లకు 25 రూపాయల నుంచి 75 రూపాయలవరకు ప్రయాణపు భత్యాలను మంజూరు చేయాలని సంకల్పించబడింది.

పశ్చిమ జర్మన్ ప్రెసిడెంట్ ఎన్నిక

సోవియెట్ విమర్శలకు బాన్ తిరస్కృతి

బాన్, జూన్ 27 — పశ్చిమ బెర్లిన్‌లో పశ్చిమ జర్మన్ ప్రెసిడెంట్ ఎన్నికను నిర్వహించడం "కవ్వింపు చర్య"అన్న సోవియెట్ ఆరోపణను పశ్చిమ జర్మన్ విదేశాంగశాఖ వారు నిన్న త్రోసిపుచ్చారు.

పశ్చిమ బెర్లిన్‌ను విదేశంగా పిలవడం పశ్చిమ జర్మన్ ప్రజలను కవ్వించడమేనని విదేశాంగ శాఖ నేడొక ప్రకటనలో విమర్శించారు.

1954, 1959 లో జర్మన్ ప్రెసిడెంట్ ఎన్నికలను బెర్లిన్‌లో జరపడం వల్ల ఎట్టి సంక్షోభం ఏర్పడలేదని విదేశాంగ శాఖ పేర్కొన్నది.

ఈ ఎన్నికలు అక్కడ జరపడం వల్ల బెర్లిన్ ప్రతిపత్తిలో ఎట్టి మార్పురాలేదని. సోవియెట్ ప్రభుత్వం బెర్లిన్ ప్రతిపత్తిని మార్చాలని యత్నిస్తున్నదని విదేశాంగ శాఖ విమర్శించింది.

"తీన్ మూర్తి" భవనం

నెహ్రూ స్మారక చిహ్నంగా వుంచడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 28— స్వర్గీయ ప్రధాని నెహ్రూ స్మారక చిహ్నంగా "తీన్ మూర్తి" భవనాన్ని వుంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ప్రధాని శ్రీ శాస్త్రి నిన్న ప్రకటించారు.

కడచిన 16 సంవత్సరాలుగా స్వర్గీయ శ్రీ నెహ్రూ "తీన్ మూర్తి" భవనంలో నివసించారు. ఆ భవనంనుంచి ఆయన దేశపురోభివృద్ధికి సారథ్యం వహించారు.

ప్రధాని శాస్త్రి ఇండియాలోనివారికి. విదేశాలవారికి ఒక విజ్ఞప్తి చేస్తూ, శ్రీ నెహ్రూ వద్ద నుంచి వారికి ఏవైనా ప్రత్యేక లేఖలు వచ్చివున్న పక్షంలో లేదా ప్రత్యేక ఫొటోలు వారివద్ద వున్న పక్షంలో వాటిని శ్రీమతి ఇందిరాగాంధి. తీన్‌మూర్తి భవనం న్యూఢిల్లీకి పంపవలసిందిగా కోరారు.

పండిట్‌జీకి సంబంధించిన చలోక్తులుగాని, ఆయన వ్యక్తిత్వాన్ని వెల్లడించగల సమాచారాన్ని ఆయన సంస్మృతిని మరింతగా ప్రభావితం చేయగల సమాచారాన్ని పంపినట్టయితే ఎంతో హర్షిస్తామని ప్రధాని శాస్త్రి పేర్కొన్నారు.

జాతీయ స్థాయిలో సంగీతం, నృత్యం పోటీలు

సెప్టెంబర్ - అక్టోబర్‌లలో హైదరాబాద్‌లో నిర్వహణ

హైదరాబాద్, జూన్ 23— అఖిలభారత సంగీత, నృత్యాలలో పోటీలు వచ్చేసెప్టెంబర్, అక్టోబర్ నెలలలో ఇక్కడ నిర్వహింపబడతాయని అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ చే

మరికొన్ని పంచాయతీలకు కొత్త అధ్యక్షుల ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జూన్ 28 —కృష్ణా జిల్లా గుడివాడ పంచాయతీ సమితిలోని ఆయా గ్రామ పంచాయతీలకు ఈ క్రిందివారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

అప్పికట్ల: శ్రీ యార్లగడ్డ కుటుంబరావు, ఎనమనపూడి: శ్రీ కూచిపూడి సత్యనారాయణ, అరిపిరాల: శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావు, అడ్డాడ: శ్రీ వీరవనేని లక్ష్మీనరసింహం, బల్లిపర్రు: శ్రీ తమ్మారెడ్డి సీతారామయ్య, భూషణగుళ్ళ: శ్రీ కొల్లి విశ్వనాథం, చిళ్ళపాడు: శ్రీ ఉపద్రష్ట వెంకటలక్ష్మి, చొమ్ములూరు: శ్రీ లింగం బుచ్చయ్య, చంద్రాల: శ్రీ ముత్యాల కొమ్మూల్, చేదుర్తిపాడు: శ్రీ వేమారెడ్డి కోటేశ్వరరావు, చినపాడమూడి: శ్రీ గుళ్ళపల్లి నాగేశ్వరరావు, చిన్నలింగాల: శ్రీ శ్రీనివాసరావు, చినసాలపర్రు: శ్రీ మువ్వల వెంకటరావు, చిరిచింతల: శ్రీ తోట రాఘవులు, చౌటపల్లి: శ్రీ అల్లూరి సీతారామస్వామి, దండిగనపూడి: శ్రీ కొండా సుబ్బరాజు, దోకిపర్రు: శ్రీ వీరమాచనేని గంగాధరరావు, దొండపాడు: శ్రీ సూరవనేని బ్రకాశరావు, ఈదులమద్దాలి: శ్రీ దిట్టకవి సాంబమూర్తి, ఎలమర్రు: శ్రీ గుమ్మడి పిచ్చయ్య, మల్లయపాలెం: శ్రీ గాలిబ్ బేగ్, గుంటుకోడూరు: శ్రీ బయిరెడ్డి ఆంజనేయులు, గురివిందగుంట: శ్రీ పిట్టు అంజయ్య, గురజ: శ్రీ జాస్తి వీరరాఘవులు, జమీదింటకుర్రు: శ్రీ కొల్లి వీరరాఘవయ్య, జనార్దనపురం: శ్రీ సాధిపల్లి వెంకట సుబ్బారెడ్డి, జక్కువరం: శ్రీ జక్కు గంగయ్య, కలవపూడి అగ్రహారం: శ్రీ దండమూరి రామకృష్ణయ్య, కనుమూరు: శ్రీ యలమంచిలి పూర్ణచంద్రరావు, కావవరం: శ్రీ వెదుకూరి సూర్యారావు, కోమారు: శ్రీ అడుప్పమిల్లి సుబ్రహ్మణ్యం, కొమరోలు: శ్రీ బలుసు దత్తా ప్రసాదరావు, కొత్తిపాడు: శ్రీ కూచిపుడి శ్రీహరి, కొరిమెర్ల: శ్రీ పేర్లూరు వల్లిమణి అప్పారావు, కురదపల్లి: శ్రీ అల్లా ఈశ్వరరావు.

కూరాడ: శ్రీ కాయన కోటేశ్వరరావు, కూచికలపూడి: శ్రీ బొప్పన హనుమంతరావు, లింగవరం: శ్రీ కొండపల్లి కృష్ణమూర్తి రెడ్డి, మహేశ్వరపురం: శ్రీ దేగ పూడి వెంకటపతి రెడ్డి, మోపర్రు: శ్రీ వంగలపూడి రామారావు, మోటూరు: శ్రీ పుంటా కృష్ణమూర్తి, ముదినేపల్లి: శ్రీ యెర్నేని వెంకటేశ్వరరావు, నాగవరప్పాడు: శ్రీ లోయ కృష్ణారావు, నందివాడ: శ్రీ వేమలపల్లి [illegible] రామయ్య, [illegible] పూడి: శ్రీ దాసరి [illegible], నిమ్మలూరు: శ్రీ మల్లాది నాగేశ్వర శర్మ, పమర్రు: శ్రీ పెద్దు సత్యనారాయణ, పెదపాలపర్రు: శ్రీ దర్లగుళ్ళ నాగమల్లేశ్వరరావు, పెదపారుపూడి: శ్రీ పి. సీతా రామదాసు, పెనుమల్లి: శ్రీ వంతగాని బసవయ్య, పెయ్యేరు: శ్రీ దుక్కిపాటి జస్వంతరావు, పెదలింగాల: శ్రీ తుమ్మల లక్ష్మియ్య, పామర్రు: శ్రీ గుమ్మడి వీరయ్య, పెదమద్దాలి: శ్రీ నూతక్కి భాస్కరరావు.

రోటిబండమడ: శ్రీ మహాదేవు కృష్ణమరాజు, పొలిమెట్ల: శ్రీ అబ్బూరి ప్రభాకరరావు, ప్రాకర్లు: శ్రీ గుంటుపూడి వీరనాథం, పురిటిపాడు: శ్రీ బొర్రా రామారావు, పుట్టగుంట: శ్రీ నందూరు శేషాచార్యులు, రామాపురం: శ్రీ కాకర్ల వెంకట శేషగిరిరావు, రామనపూడి: శ్రీ సూరవనేని రామచంద్రరావు, రావర్ల: శ్రీ తుంగల రాఘవయ్య, రావులవారు: శ్రీ బెల్లపు అనినారాయణమూర్తి, శంకరపానపురం: శ్రీ ముత్యాల నాగభూషణం, శేరీకల్వపూడి: శ్రీమతి చలసాని అన్నపూర్ణమ్మ, సీపూడి: శ్రీ కాకొల్లు ప్రకాశరావు, శేరీదిగ్గుమిల్లి: శ్రీ పల్లెల రాఘవయ్య, సోమవరప్పాడు: శ్రీ తంగిరాల లక్ష్మీనారాయణశర్మ, తాటివర్రు: శ్రీ కాకొల్లు నాగభూషణం, తమిరిశ: శ్రీ బొప్పన జగపతిరావు, తుమ్మలపల్లి: శ్రీ జి. వీరభద్రరావు, ఉడుటూరు: శ్రీ సిమ్మగడ్డ రామకోటయ్య, ఉంద్రపూడి: శ్రీ కు[illegible] సూర్యనారాయణ, ఎటపర్రు: శ్రీ గుమ్మడి దావీదు, వానపాముల: శ్రీ కానూరి వెంకట రంగదాసు, వెన్నెలపూడి: శ్రీ బట్టు యేసుపాదం, వెణుతురుమల్లి: శ్రీ వంజరి వెంకటేశ్వరరావు, వెంట్రప్రగడ: శ్రీ కూచిపూడి వీరరాఘవయ్య, [illegible] రంపాడు: శ్రీ మాగంటి రామస్వామి, [illegible] కోట: శ్రీ [illegible] వెంకటేశ్వరరావు, [illegible] కుర్రు: శ్రీరావూరు [illegible] వెంకటరత్నం, జమీదిగ్గుమిల్లి: శ్రీ బొట్లూరి బలరామకృష్ణయ్య, పామర్రు: శ్రీ తమ్మారెడ్డి అప్పిరెడ్డి, కుదమద్దాలి: [illegible] పుట్టగుంట వెంకట సుబ్బారావు.

కంచికచర్ల సమితి

కృష్ణా జిల్లా [illegible] పంచాయతీ సమితిలోని ఆయా గ్రామ పంచాయతీలకు ఈ క్రిందివారు అధ్యక్షులుగా ఎన్నికైనారు.

బత్తినపాడు: శ్రీ జంగు చింపిర, బోడపాడు: శ్రీ ఇన్నంరెడ్డి వెంకటరెడ్డి చెవిటికల్లు: శ్రీ వెలగపేటి గంటయ్య, చింతలపాడు: శ్రీ రామోజు మాధవరావు, చౌటపల్లి: శ్రీ గురజాడ నారాయణరావు, దొడ్డదిపాడు: శ్రీ కూచి సంగయ్య, ఉదూరు: శ్రీ పుల్లపల్లి గంగయ్య, గండేపల్లి: శ్రీ అట్లూరి వెంకటరావు, గనిఉత్కూరు: శ్రీ మన్నెం పుల్లారావు గొట్టుముక్కల: శ్రీ గోగినేని ఎల్లయ్య, జయంతి: శ్రీ ఇప్పాల వెంకటరెడ్డి, జమ్మవరం: శ్రీ మాగంటి ప్రసాదరావు, రంచికవర్లు: శ్రీ కుర్రా వెంకట నరసయ్య.

కీలర: శ్రీ కోయకోటయ్య, కొత్తపేట: శ్రీ గూడె మల్లికార్జునరావు, మొగలూరు: శ్రీ వెలగ రామకృష్ణయ్య, మున్నలూరు: శ్రీ సూర్యదేవర గోపయ్య, నరసింహారావు పాలెం: శ్రీ గూడూరు సంగిరెడ్డి, పరిటాల: శ్రీ చింతా వెంకటేశ్వరరావు, పెరికలపాడు: శ్రీ పోపూరి మధుసూదనరావు, పొన్నవరం: శ్రీ కోయ శివమాకృష్ణయ్య, అమరవరం: శ్రీ చిట్టూరి సూర్యనారాయణ, తోటరావులపాడు: శ్రీ వేల్పుల వెంకటరత్నం, తుర్లపాడు: శ్రీ సకరికంటి రమణయ్య, వైరిపర్రి అన్నవరం: శ్రీ జమ్ముల భద్రయ్య, వీరులపాడు: శ్రీ అడ్డుమిల్లి సూర్యనారాయణ, వెల్లంకి: శ్రీ పి. శేషయ్య, వేమలపల్లి: శ్రీ తుమ్మపూడి చంద్రారెడ్డి.

నందిగామ బ్లాకు

కృష్ణా జిల్లా నందిగామ బ్లాకులో ఇటీవల ఎన్నికైన గ్రామ పంచాయతీల అధ్యక్షులు.

కొత్పూరు: శ్రీ తిప్పారెడ్డి వీరారెడ్డి, చంద్రాలపాడు: శ్రీ కోటాడ వెంకటేశ్వర్లు, చంద్రాపురం: శ్రీ చిరుమామిళ్ళ కోటయ్య, దామలూరు: శ్రీ గాదెల వీరయ్య, గొల్లమూడి: శ్రీ మేకా సత్యనారాయణ, గుడిమెట్ల: శ్రీ విప్పర్ల వెంకయ్య, బతవరం: శ్రీ మద్దుకూరు నాగభూషణం, జొన్నలగడ్డ: శ్రీ గుర్రం బుచ్చిరామయ్య, కాకరవాయి: శ్రీ కొత్తపల్లి వెంకయ్య, కంచెల: శ్రీ పేర్వా రాధాకృష్ణమూర్తి, కొత్తవీరునిపాడు: శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు, శేరిబావ: శ్రీ వానిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్, కణతమర్రూరు: శ్రీ కసకాల నల్లయ్య.

కొండూరు: శ్రీ కె. ఉమామహేశ్వరరావు, కోనాయపాలెం: శ్రీ మేదర మెట్ల శ్రీరాములు, కొణకంచి: శ్రీ కాపుమాను విశ్వనాథం, కొడవటికల్లు: శ్రీ వానిరెడ్డి సాంబశివరావు, లింగగూడెం: శ్రీ పి. నారాయణరెడ్డి, లింగాలపాడు: శ్రీ బత్తినేని నాగభూషణం, మునగాలపల్లి: శ్రీ గంగూరు వెంకటేశ్వర్లు, మునగచర్ల: శ్రీ చిరుమామిళ్ళ విశ్వనాథరావు, ముండ్లపాడు: శ్రీ గుత్తా రోళ్ళయ్య, నవాబ్‌పేట: శ్రీ ముత్తవరపు వీరభద్రరావు, పెనుగంచిప్రోలు: నీరుకొండ గోపాలరావు, పెద్దవరం: శ్రీ వానిరెడ్డి శివలింగ ప్రసాద్, పొక్కునూరు: శ్రీ ఎన్. సీతారామయ్య, పున్నవల్లి: శ్రీ వానిరెడ్డి మల్లయ్య, రామిరెడ్డిపల్లి: శ్రీ అబ్బూరి రామచంద్రయ్య, రుద్రవరం: శ్రీ మందపాటి రుద్రంగారావు, శనగపాడు: శ్రీ కర్నాటి సూర్యనారాయణ, సోమవరం: శ్రీ పల్లిపోగు యోహాను, సుబ్బయ్యగూడెం: శ్రీ ఎన్. విశ్వనాథం, తక్కెళ్ళపాడు: శ్రీ కె. నరసింహారావు, తోటచర్ల: శ్రీ కె. వెంకటేశ్వరరావు, తొర్రగూడిపాడు: శ్రీ సూర్యదేవర లక్ష్మయ్య.

రంగంపేట సమితి

తూర్పుగోదావరి జిల్లా రంగంపేట సమితిలోని ఆయా గ్రామ పంచాయతీలకు ఈ క్రింది వారు అధ్యక్షులుగా ఎన్నికైనారు.

మల్లిపాల: శ్రీ అత్తులూరి వీరరాఘవులు, కొత్తూరు: శ్రీ అడపా కాటమస్వామి, గోవింపల్లి: శ్రీ కర్ల శ్రీరాములు, మన్యంవారిపాలెం: శ్రీ కాళపు కొండలరావు, గొల్లగుంట: శ్రీ బడుమలరాజు రామచంద్రరాజు, ఇర్రిపాక: శ్రీ జ్యోతుల పాపారావు, మర్రిపాక: శ్రీ గద్దె భీమరాజు, కాంద్రేగుల: శ్రీ బదిరెడ్డి కాటమస్వామి, సోమవరం: శ్రీ జంపన అప్పల నరసింహరాజు, నరేంద్రపట్నం: శ్రీ బుర్రి సూర్యనారాయణ, కృష్ణవరం: శ్రీ చెదులూరి తాతబ్బాయి, జడ్ రాగంపేట: శ్రీ రాజా ఇనుగంటి వెంకట సూర్యనీలాద్రిరావు తాళ్ళూరు: శ్రీ పైణ్ణి సత్తిరాజు, బొర్రంపాలెం: శ్రీ ఎర్రంశెట్టి అప్పారావు, ఉప్పులపాడు: శ్రీ రామకుర్తి సత్యనారాయణమూర్తి మల్లేపల్లి: శ్రీ మలిరెడ్డి బుల్లెబ్బాయి, కె. గోపాలపురం: శ్రీ అవసరాల అవార్యులు, ఎన్. టి. రాజపురం: శ్రీ పసుమర్తి వెంకట్రాజు, గండేపల్లి: [illegible] మర్రి రాజు, శింగవరంపాలెం: [illegible] జు పెద అప్పలరాజు, మురారి: [illegible] జోస్టి సుబ్బనాథం, కావవరం: శ్రీ గంగులూరి [illegible], అనూరు: శ్రీ కొత్త పల్లయ్య, [illegible]పాడు: శ్రీ శింగన కృష్ణమూర్తి.

[illegible]: శ్రీ పేపకాయల లక్ష్మీనారాయణ, [illegible]వు, వడిశలేరు: శ్రీ వున్నపాటి వెంకటాజు, వీరపాలెం: శ్రీ వి. గోపాలరాజు, వెంకటాపురం: శ్రీ అనుచూరి పెద వెంకన్న, [illegible] కొడ్డిగుంట: శ్రీ వెలమర్తి ధనరాజు, సూరంపాలెం: శ్రీ భావరాజు సత్యనారాయణ [illegible], యల్లమిల్లి: పెనుమర్తి మాణిక్యం, ఎన్. టి. రాజాపురం: శ్రీ గురుమెళ్ళ పైడిరాజు, జి. దొంతమూరు: శ్రీ మంగళంపల్లి వీరభద్రరావు.

రంగంపేట: శ్రీ వుండవల్లి వీరవెంకటలక్ష్మీపతిరావు, సింగపల్లి: శ్రీ లింగంపల్లి సత్తిరాజు, వాలు తిమ్మాపురం: శ్రీ పూరదాసు నాగరాజు, నాయకంపల్లి: శ్రీ మలిరెడ్డి పాపారావు, తాలకొలను: శ్రీ తిక్కిశెట్టి నారాయణరావు, నల్లమిల్లి: శ్రీ ప్రగడరెడ్డి గంగరాజు, పెదరాయవరం: శ్రీ గోవి సత్తిరాజు, మర్రిపూడి: శ్రీ ముత్యాల సత్తిరాజు, చినబ్రహ్మదేవరం: శ్రీ ఆదంట వీరభద్రరావు, యర్రంపాలెం: శ్రీ చల్లా సత్తిరాజు, ఇళ్ళపల్లి: శ్రీ బత్తా వెంకటస్వామి, ముకుందవరం: శ్రీ నల్లజర్ల సత్తిరాజు, రంగాపురం: శ్రీ వత్సవాయి బుచ్చిరాజు, రాయభూపాలపట్నం: శ్రీ నల్లల సత్యం, కొత్రూరు వుల్లి: శ్రీ వత్సవాయి తిరుపతిరాజు, రాజవూడి: శ్రీ పెరిచేటి సూర్యనారాయణ.

రంగంపేట పంచాయతీ సమితికి జూన్ 23 వ తేదీన జరిగిన ఎన్నికలలో శ్రీమతి వుండవల్లి మంగాయమ్మ, శ్రీమతి కోన శేషమ్మ, శ్రీయుతులు చెల్లే సూరయ్య, వుప్పలపాటి బ్రహ్మం చౌదరి, నాగులపాటి మూర్తిరాజు, కొమర చినవకీరు కోఆప్షన్ సభ్యులుగా గెలుపొందడంతో సమితి ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ వుండవల్లి వీరవెంకట లక్ష్మీపతిరావు రెండవసారి సమితి అధ్యక్షుడగును, దొడ్డిగుంట పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వెలమర్తి ధనరాజు ఉపాధ్యక్షుడుగను ఎన్నుకోబడ్డారు.

యర్రగుంట పల్లి పంచాయతీ

చింతలపూడి తాలూకా యర్రగుంటపల్లి గ్రామం కమ్యూనిస్టులకు కంచుకోట వంటిది. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో మొత్తం 9 సీట్లలో 8 కాంగ్రెస్ కైవసం అయినవి. పోటీలు చాలా తీవ్రంగా జరిగినవి.

అధ్యక్షులుగా శ్రీ తాళ్ళూరి రామకృష్ణారెడ్డి. ఉపాధ్యక్షులుగా శ్రీ విస్సావరపుల వెంకట మాధవ శాస్త్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూజివీడు సమితిలో పంచాయతీ అధ్యక్షుల ఎన్నికల వివరాలు

బందరు, జూన్ 28—కృష్ణాజిల్లా నూజివీడు బ్లాక్‌లోని ఆయా పంచాయతీలకు ఈ క్రిందివారు అధ్యక్షులుగా ఎన్నికయినారు.

అన్నవరం: సి. హెచ్. ఉమామహేశ్వరరావు, అన్నారావు పేట: సి. హెచ్. సోమయ్య, అడవినక్కలం: ఎస్. పుడరికాక్షుడు, ఆగిరిపల్లి: ఎం. వెంకటేశ్వరరావు, అక్కిరెడ్డిగూడెం: బి. నాగేశ్వరరావు, బలివి: కె. శేషగిరిరావు, బావుపాడు: ఎం. సుబ్బారావు, బత్తులవారిగూడెం: ఎం. రామారావు, బొమ్మలూరు: ఎం. వెంకటరామారావు, బొడ్డనపల్లి: ఎల్. వెంకటేశ్వరరావు, చొరవంద: సయ్యద్ అమీరుద్దీన్ ఖాన్, చిల్లంపల్లి: కె. సుబ్బారావు, చక్కపల్లి: ఎం. వెంకటేశ్వరరావు, చిల్లబోయినపల్లి: కె. సూర్యనారాయణ.

చింతలపల్లి: పి. ధర్మలింగారావు, చొప్రమెట్ల: పి. సీతారామయ్య, దేవరగుంట: పి. లోకయ్య, దిగవల్లి: కె. సీతారామయ్య, ఈదర: డి. రంగరావు, ఈదులగూడెం: సి. హెచ్. బాలకృష్ణయ్య, ఎనమదల: పి. శ్రీనివాసరావు, గొల్లపల్లి: ఎస్. టి. పి. ఎస్. వరదాచార్యులు, గోపవరం: కె. హనుమంతరావు, గొల్లపూడి: డి. వెంకయ్య, హనుమంతునిగూడెం: ఎస్. వెంకటేశ్వరరావు, జంగమగూడెం: పి. వెంకట కృష్ణారావు.

కలటూరు: ఎస్. వెంకటపతిరావు, కవనపల్లి: ఎ. రామచంద్రరావు, కక్కెనపిపాడు: పి. వెంకటనారాయణ, కొదురుపాడు: సి. హెచ్. వెంకట్రామయ్య, కొప్పగుంట: జి. నరసింహం, కొత్తపల్లి: బి. సత్యనారాయణ, కృష్ణవరం: పి. రత్తయ్య, లోపూడి: కె. సత్యనారాయణరావు, మల్లవల్లి: కె. లిడుపతయ్య, మీర్జాపురం: బి. రామకృష్ణయ్య, ముసునూరు: డి. వెంకట సుబ్బయ్య, ముక్కొల్లుపాడు: కె. లక్ష్మణరావు, నరసింగపాలెం: ఎస్. చలపతిరావు, నూగొండపల్లి: ఎం. కృష్ణమూర్తి.

నూజివీడు: ఎ. కాంతారాము, పల్లెర్లమూడి: ఎస్. వెంకట కృష్ణారావు, పిన్నంరెడ్డిపల్లి: కె. ఏసురత్నం, పోతురెడ్డిపల్లి: ఎ. సత్యనారాయణ పోతవరపుపాడు: ఎం. అబ్రహాం, రమణక్కపేట: పి. శంకరరావు, రంగన్నగూడెం: ఎ. మాధవయ్య, రావి[illegible]: సి హెచ్. కుటుంబరావు, రేమల్లి: పి. సుబ్బారావు, సగ్గర్రు: వి. వెంకయ్య, సూరవరం: ఆర్. సాంబయ్య. సూరంపల్లి: కె. వెంకట్రామయ్య.

శేరినరసన్నపాలెం: ఎ. పట్టాభిరామయ్య, తోటపల్లి: ఎం. గణపతిరావు, వడ్లమాను: ఎస్. నరసింహం, తుక్కులూరు: జి. ధనకోటయ్య, వట్టిగుడిపాడు: సి హెచ్. వెంకటేశ్వరరావు, వేలేపు: ఎ. అప్పారావు, వేల్పుచెర్ల: ఎం. రామయ్య, ఎల్లాపురం: కె. బాలేశ్వరరావు.

అవనిగడ్డ పంచాయతీ సమితి అధ్యక్ష, ఉపాధ్యక్షులు
అన్నపరెడ్డి సత్యనారాయణ, చల్లపల్లి శ్రీనివాసరావుగార్లు

విజయవాడలో కొత్త పాఠశాల త్వరలో ప్రారంభం

శ్రీ రామకృష్ణ సమితి ఆధ్వర్యాన

విజయవాడ, జూన్ 28—స్థానిక శ్రీరామకృష్ణ సమితి కార్యదర్శి ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"స్వామి వివేకానందుని శతజయంత్యుత్సవము సందర్భంగా శ్రీరామకృష్ణ సమితివారు విజయవాడలో స్వామి వివేకానందుల పేర బాలబాలికల విద్యా వికాసార్థం "విజ్ఞాన మందిరం" స్థాపిస్తున్నారు. శ్రీ రామకృష్ణ ఉద్యమ, ఉత్తమాదర్శములకును, విశిష్ట సాంప్రదాయములకు అనురూపముగ నుండుటయే దీని ఆదర్శము.

"1964 - 65 విద్యా సంవత్సరంలో విజయవాడలో ప్రస్తుతం 1 నుంచి 5 వ తరగతివరకు ఒక ప్రాథమికవిద్యాలయమును 1 వ పారములో సెకండరీ పాఠశాలను ప్రారంభించుటకు శ్రీ రామకృష్ణ సమితి నిశ్చయించింది. ఆ అభిప్రాయంతోనే స్థానిక గాంధీనగరంలో విద్యాలయం స్థాపనకు అనుగుణ్యమైన ఉత్తమ భవనమును సంపాదించింది. ఈ భవనంలో పాఠశాలకు అవసరమయ్యే సమస్త సౌకర్యాలు గలవు.

"విశాలశృంగభరితం, దృఢ హృదయం, సేవాభావం పెంపొందించి, ఉత్తమ పౌరులిగా దీపించి, భారతమాతకు కీర్తిప్రతిష్ఠాపనం దించుటయే దీని ఆశయము. ఈ ఆశయ సాధనకు అనుకూలముగ విజ్ఞానమందిరి స్థానార్థము ఉదారుల ఔదార్య పరితంగా విజయవాడ పట్టణ మధ్యమున ఉత్తమ భవనము లభించినది.

"ఆశమునకు అనురూపమైన భవనము భవనమునకు తుల్యమైన ఉత్తమ ఆశయము మేళవించినవి. భారతీయ సంస్కృతి, సత్‌సంప్రదాయ విశిష్టమైన విద్యావివేకములు సాధించుకొని భారతమాత కీర్తిదంద్రికలను నేలనాలుగు చెరగుల వెదజల్లి భారతమాత పుత్రుడు సగర్వముగ నవనవోత్సాహముతో పురోగమించుటయే విజ్ఞానమందిరం గమ్యం.

"పురప్రముఖు లందరు మా ఆశయ సాధనకు చేయూతనిచ్చి, మా "విజ్ఞాన మందిరము"ను ఆశీర్వదింప ప్రార్థన.

"జూలై 2 వ తేదీ నుంచి "విజ్ఞాన మందిరం" ప్రారంభించబడుతుంది. తరగతికి 30 మంది విద్యార్థులకు మాత్రమే ప్రవేశం. దరఖాస్తులు, ప్రవేశములు జూలై రెండవ తేదీ నుంచి ప్రారంభమగును. తరగతులు నాల్గవ తేదీ నుంచి ప్రారంభింపబడును."

ఏలూరులో పారిశుద్ధ్యంలోటు

అంటురోగాలు వ్యాపించగలవని ప్రజల భయాందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, జూన్ 28 — ఏలూరులో వేసవికాలంలోనే రోడ్లు, మురుగు కాల్వలు కలసిపోయి వున్నవి. ఇప్పుడు వర్షాకాలం సరేసరి. వీటికి తగ్గట్టు వందుల దెబ్బ ఎక్కువయింది.

ఇక పారిశుద్ధ్యపు పని వాడు మరుగు దొడ్లలోని మలినములను ఈ మురుగు కాల్వలలోనే కలిపివేస్తున్నారు. ఈ సంగతి ప్రజలు ఆరోగ్య శాఖ వారికి ఎన్ని పర్యాయాలు, పత్రికల ద్వారా తెలియజేసినా ఏమీ చర్యగైకొనడంలేదు. పారిశుద్ధ్యపు పనివారు రోడ్లమీద ఊడ్చిన పోగులను కూడా ఎత్తడంలేదు.

ఈ కారణాలవల్ల కలరా వ్యాపించునేమోనని పట్టణ ప్రజలు భయభ్రాంతులగుతున్నారు.

డోర్నకల్‌లో టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ యూనియన్ సమావేశం

భద్రాచలం, జూన్ 28— ఖమ్మం ప్రాంతం టెలిగ్రాఫ్, ఇంజనీరింగ్ యూనియన్ (మూడవ తరగతి) సమావేశం గత 18 వ తేదీన డోర్నకల్‌లో శ్రీ ఎం. పాండురంగారావు అధ్యక్షతన జరిగింది. పండిత నెహ్రూకు శ్రద్ధాంజలి ఘటించారు.

డోర్నకల్‌లో కొత్త శాఖకు సర్కిల్ కార్యదర్శి శ్రీ బి. సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు ఎం. వెంకటేశ్వరరావు, పేర్రాజు, నాగేశ్వరరావుగార్లు ప్రసంగించారు. డోర్నకల్ బ్రాంచికి ఈ దిగువ కార్యవర్గం ఎన్నికయినది.

అధ్యక్షుడు: శ్రీ ఎం. వెంకటేశ్వరరావు
కార్యదర్శి: శ్రీ ఎస్. కోటేశ్వరరావు.
కోశాధికారి: శ్రీ వి. చల్లారావు.

మరికొన్ని సమితుల అధ్యక్షుల ఎన్నికల ఫలితాలు

అనంతపురం, జూన్ 28— అనంతపురం జిల్లాలో ఆయా పంచాయతీ సమితులకు ఈ క్రింది వారు అధ్యక్షులుగా ఎన్నికైనారు.

కూడేరు: శ్రీ టి. రామచంద్రారెడ్డి, సింగనమల: శ్రీ టి. కె. అదినారాయణరెడ్డి, ధర్మవరం: శ్రీ బి. రంగారెడ్డి, చెన్నేకొత్తపల్లి: శ్రీ ఇ. వెంకటరమణారెడ్డి, రామదుర్గం: శ్రీ కె. తిప్పేస్వామి, కనేకల్లు: శ్రీ యల్. రాజుమోహనరెడ్డి, కదిరి (తూర్పు): శ్రీ డి. వెంకటసిద్ధారెడ్డి, కదిరి (పడమర): శ్రీ డి. వెంకటరంగారెడ్డి, పెనుకొండ: శ్రీ కె. రామచంద్రయ్య, కొడిగినహళ్లి: శ్రీ బి. నారాయణరెడ్డి, గుత్తి: శ్రీ కె. తిమ్మారెడ్డి, తాడిపత్రి: శ్రీ కె. వెంకటరామిరెడ్డి, ఉరవకొండ: శ్రీ పి. శివరామిరెడ్డి, కల్యాణదుర్గం: శ్రీ జి. రామేశ్వరరెడ్డి, కంబదూరు: శ్రీ జి. నారాయణరెడ్డి, మడకసిర: శ్రీ పై. సి. తిమ్మారెడ్డి.

మోత్కూరు సమితి

నల్గొండ జిల్లా మోత్కూరు పంచాయతీ సమితికి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి అధ్యక్షులగాను, శ్రీ కె. టి. రెడ్డి ఉపాధ్యక్షులుగాను ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

నంద్యాల సమితి

నంద్యాల పంచాయతీ సమితికి శ్రీ బి. పి. బసిరెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ ఎస్. మునిశేఖరరెడ్డి ఉపాధ్యక్షులు ఎన్నికయ్యారు.

చింతలపూడి సమితి

చింతలపూడి పంచాయతీ సమితికి అధ్యక్షులుగా శ్రీ కోటగిరి వెంకట రంగారావు (కాంగ్రెసు) అత్యధిక మెజారిటీతో ఎన్నికైనారు.

కోఆప్షన్ సభ్యులుగా కాంగ్రెసు అభ్యర్థులు శ్రీమతులు నంద్యాల దంద్రకాంతమ్మ, మందరపు విజయలక్ష్మి, శ్రీయుతులు దయ్యాల ఇమానియేలు, మంగళగిరి సీతారామదాసు, విస్సాకపుల వెంకటమాధవశాస్త్రి, పసుపులేటి సూర్యనారాయణ ఎన్నికైనారు. పోటీ చాలా తీవ్రంగా జరిగింది.

బనగానిపల్లె సమితి

బనగానిపల్లె పంచాయతీ సమితికి శ్రీ పి. వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షుడుగాను, శ్రీ అవుకొండారెడ్డి ఉపాధ్యక్షుడుగాను ఎన్నికయ్యారు.

వరంగల్ జిల్లాలో సమితుల ఎన్నికలు

వరంగల్ జిల్లాలో జరిగిన బ్లాక్ పంచాయతీ సమితులకు ఈ క్రిందివారు ఎన్నికైనట్లు ప్రకటించబడింది.

కొడకండ్ల: శ్రీ మధుసూదన్ రెడ్డి (అధ్యక్షులు). శ్రీ యాదగిరిరావు (ఉపాధ్యక్షులు).

ఏటూరినాగారం: శ్రీ లక్ష్మీనర్సయ్య (అధ్యక్షులు), శ్రీ ఎర్రబల్లి చంద్రయ్య (ఉపాధ్యక్షులు).

నర్సంపేట: శ్రీ సుదర్శన్‌రెడ్డి (అధ్యక్షులు). శ్రీ ప్రభాకర్‌రెడ్డి (ఉపాధ్యక్షులు).

చెర్యాల: శ్రీ ఎస్. రాజిరెడ్డి(అధ్యక్షులు). శ్రీ సి. నారాయణరాజు (ఉపాధ్యక్షులు).

గూడూరు: శ్రీ ఏపూరు జనార్దన్‌రెడ్డి (అధ్యక్షులు).

మరిపెడ: శ్రీ రామసహాయం సురేందర్ రెడ్డి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వరదన్నపేట: శ్రీ కె. పురుషోత్తమరావు అధ్యక్షులు, శ్రీ వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు. పోటీలేదు.

చిట్యాల: శ్రీ బి. జనార్దన్‌రెడ్డి (అధ్యక్షులు). శ్రీ రాజేశ్వరరావు (ఉపాధ్యక్షులు).

జిల్లా పరిషత్ అధ్యక్షుల ఎన్నికలు జూలై 22వ తేదీన జరుగనున్నట్టు తెలుస్తున్నది. జూలై మొదటివారంలో జరిగే ఈ ఎన్నికలలోనిది పడదానికి కారణం రాష్ట్ర శాసనసభా సమావేశంలో వుండడమేనట.

తలమర్ల గ్రామ పంచాయతీ

మూడు దశాబ్దాలుగా శ్రీ టి. ఎన్. నంజిరెడ్డి అధ్యక్షుడుగా ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అనంతపురం, జూన్ 28 —అనంతపురంజిల్లా పెనుకొండ తాలూకా తలమర్ల గ్రామపంచాయతీకి శ్రీ టి. ఎన్. నంజిరెడ్డి తిరిగి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

శ్రీ నంజిరెడ్డి 1938 నుంచి ఎడతెగకుండా ఈపంచాయతీకి అధ్యక్షుడుగా వుంటున్నారు. ఈపంచాయితీ 1962, 63, 64 సంవత్సరాలలో మూడుసార్లు ఉత్తమ పంచాయితీగా బహుమతులు పొందింది.

పోడూరులో సన్మాన సభ

పోడూరు, జూన్ 28—పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు పంచాయతీ సమితి అధ్యక్ష, ఉపాధ్యక్షులకు నేతాజీ బాలసంఘం వారు సన్మానం జరిపారు. సంఘ కార్యాలయంలో బాపూజీ చిత్రపటాన్ని సమితి అధ్యక్షులు శ్రీ రుద్రరాజు సూర్యనారాయణరాజు, చాచా నెహ్రూ చిత్రపటాన్ని సమితి ఉపాధ్యక్షులు శ్రీ వద్దె చినవెంకటస్వామి నాయుడు ఆవిష్కరించారు. సన్మాన సభకు శ్రీ దాట్ల బలరామరాజు అధ్యక్షత వహించారు. సంఘ కార్యదర్శి డాక్టర్ కోనూరు జానకిరామరాజు స్వాగత వక్తలను సమర్పించారు.

రాజానగరం సమితి అధ్యక్షులు
శ్రీ ముద్రగడ భీమరాజు

చిట్టివలసలో చౌకధరల అవశ్యకత

కార్మికనాయకుని విజ్ఞప్తి

చిట్టివలస, జూన్ 28— చిట్టివలసలో గల దాదాపు నాలుగువేలమంది కార్మికులు అధికధరలవల్ల ఎన్నో యిబ్బందులు పడుతున్నారని, బియ్యంబస్తా 80 లేక 85 రూపాయలకు కొనవలసివచ్చి, యితరవస్తువుల ధరలుకూడా విపరీతంగా పెరిగి దుర్భరజీవితం గడుపుతున్నారని స్థానిక జ్యూట్ మిల్లు కార్మిక కాంగ్రెసు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అనుపోజు అన్నాజీరావు ఒక ప్రకటనలో వివరించారు.

ఈ విషయం తహసీల్దారుకు, జిల్లా కలెక్టరుకు నివేదించడం జరిగిందని, వెంటనే దౌకడిపోలు పెట్టి పేదలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు.

నెల్లూరు జిల్లా భారత రెడ్‌క్రాస్ సొసైటీ

నెల్లూరు, జూన్ 28— నెల్లూరు జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారు 23 వ తేదీన

ఆంధ్ర నటనా కౌశల్యానికి ప్రతిబింబమైన

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మరియు

వారి సతీమణి గార్లు విజయవంతముగా

విదేశ పర్యటన పూర్తిగావించి విచ్చేసిన సందర్భములో

మా అభినందనలు

ఇట్లు

శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ

గ్రంథాలయ పాలకవర్గం

విజయవాడ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ ప్రకటన

కాకినాడ ఆంధ్ర పాలిటెక్నిక్‌కు అనుబంధించబడిన ఇండస్ట్రియల్ స్కూలులో 1964-65 సంవత్సరానికి క్రాఫ్ట్స్‌మన్‌షిప్ సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశము

కాకినాడ ఆంధ్ర పాలిటెక్నిక్‌కు అనుబంధించబడిన ఇండస్ట్రియల్ స్కూలులో 1964-65 సంవత్సరానికి ఈ క్రింది కోర్సులలో ప్రవేశానికి అర్హతగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి:

కోర్సు పేరు	కాల పరిమితి
1. ఆటో సర్వీసింగ్	2 సంవత్సరాలు
2. కార్పెంటరీ అండ్ కాబినెట్ మేకింగ్	3 "
3. ఎలక్ట్రిక్ అండ్ గాస్ వెల్డింగ్	2 "
4. ఎలక్ట్రిక్ వైరింగ్	2 "
5 జనరల్ మెకానిక్	3 "
6. హాండ్ లూమ్ వీవింగ్	2 "

అర్హతలు :

క్రాఫ్ట్స్‌మన్‌షిప్ సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశించే అభ్యర్థులు ఇంగ్లీషు సబ్జక్టును కలిగిన iii ఫారంలో లేదా viii క్లాసులో లేదా viii స్టాండర్డులో ఉత్తీర్ణులై వుండవలెను.

వయో పరిమితి :

అభ్యర్థులు 1964 జూలై ఒకటవ తేదీనాటికి 14 సంవత్సరాల వయస్సు పూర్తి అయినవారు మరియు 21 సంవత్సరాల వయస్సు పూర్తి కాకుండావారై వుండవలెను. దరఖాస్తుదారులలో షెడ్యూల్డు తెగలకు, షెడ్యూల్డు తరగతులకు చెందినవారి విషయంలో గరిష్ఠ వయోపరిమితి మరో దేళ్ళవరకు సడలింపబడినది.

దరఖాస్తులు :

దరఖాస్తులను ఈ క్రింది పద్ధతిలో ప్రిన్సిపాల్, ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ, పి. బి. నెం. 60, కాకినాడ-1 చిరునామాకు పంపవలెను. దరఖాస్తుతోపాటు దరఖాస్తుకు సంబంధించిన 4, 5, 7 (b), 9 (a) మరియు (b) అంశాలను రుజువు పరచే సర్టిఫికెట్ల ట్రూ కాపీలను జతపరచి పంపవలెను. దరఖాస్తుతోపాటు పంపించే ఒరిజినల్ సర్టిఫికెట్లు తిరిగి పంపబడవు.

హెచ్చరిక :

1. లోపాలతోను, మరియు అసంపూర్తిగాను వున్న దరఖాస్తులు పరిశీలించబడవు.
2. ఒక అభ్యర్థి తన వివరాలను తప్పుగాను, లేక పొరపాటుగాను లేదా వాస్తవమైన సమాచారాన్ని దాచిపెట్టినా, మరియు ఆ అభ్యర్థిని చేర్చుకున్నప్పటికి సంస్థ నుంచి తొలగింపబడును.

కాకినాడ ఆంధ్ర పాలిటెక్నిక్‌కు అనుబంధించబడిన ఇండస్ట్రియల్ స్కూలులో క్రాఫ్ట్‌మన్‌షిప్ సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తు ఫారము.

1. అభ్యర్థి పూర్తి పేరు (విడి అక్షరాలతో)
2. ఈ కార్యాలయం నుంచి సమాచారాన్ని పంపడానికి అభ్యర్థి పోస్టల్ అడ్రసు తెలుపవలెను.
3. పేరు, అడ్రసు, తండ్రి/సంరక్షకుని వృత్తి మరియు సంవత్సర ఆదాయము.
4. పుట్టిన తేదీ (క్రీస్తుశకం ప్రకారము)
5. అభ్యర్థి ఏ జిల్లాకు చెందినవాడు.
6. మాతృభాష.
7. (ఎ) మతము.
   (బి) అభ్యర్థి షెడ్యూల్డు కులానికిగాని, షెడ్యూల్డు తెగకుగాని లేదా వృత్తి లేని స్వర్ణకారులకు గాని చెందిన వారా. అట్టివారైతే ఆ వివరాలు పేర్కొనవలెను.
8. (ఎ) ఎందులో ప్రవేశించ కోరుతున్నారో ఆ కోర్సును లేదా కోర్సులను పేర్కొనవలెను.
   (బి) ఎందులో ప్రవేశింప గోరుతున్నారో ఆ కోర్సుల క్రమాన్ని తెలియజేయవలెను. (ఆర్డర్ ఆఫ్ ప్రిఫరెన్సు)
9. (ఎ) ఇంగ్లీషు సబ్జక్టు కలిగిన iii ఫారం లేదా viii క్లాసు, viii స్టాండర్డులో వచ్చిన మార్కులు.
   (బి) అభ్యర్థి ఉత్తీర్ణమైన అత్యున్నత పరీక్ష మరియు ఆ పరీక్షలో వచ్చిన మార్కులు.
10. అభ్యర్థి ఇవ్వడానికి అభిలషించిన ఇతర సమాచారము.

స్టేషన్:

తేదీ . అభ్యర్థి సంతకము.

పైన తెలిపిన అన్ని వివరాలు వాస్తవమైనవి మరియు సరి అయినవని నేను ఇందుమూలముగా సర్టిఫై చేస్తున్నాను.

తండ్రి / సంరక్షకుని సంతకము.

హైదర్‌గూడ, జాయింట్ డైరక్టర్,

హైదరాబాద్. సాంకేతిక విద్యాశాఖ.

భద్రాద్రి రామాలయ పునరుద్ధరణ

ఆగమశాస్త్రం ప్రకారం జరగడం లేదని శ్రీ తెన్నేటి విమర్శ

హైదరాబాద్, జూన్ 28—భద్రాచలం శ్రీరామాలయపునరుద్ధర సంఘంవారు ఆలయ పునరుద్ధరణ కార్యక్రమాన్ని తక్షణం విరమించవలసినదిగా ప్రభుత్వం ఆదేశించవలసిందని శ్రీ తెన్నేటి విశ్వనాథం తిరిగి మరొక జ్ఞాపకపత్రాన్ని ముఖ్యమంత్రికి పంపారు.

ముఖ్యమంత్రికి శ్రీ తెన్నేటి విశ్వనాథం ఒక లేఖవ్రాస్తూ, సనాతన సంప్రదాయాలకు అనుగుణంగా ఆలయ పునరుద్ధరణకు పునరుద్ధరణ సంఘంవారు అంగీకరించకపోయిన పక్షంలో ఆ దేవాలయం ట్రస్టీగావున్న ప్రభుత్వం ఆగమశాస్త్రంలో నిర్దేశించిన సూత్రాల ప్రకారం పునరుద్ధరణ కృషిని కొనసాగించడానికి మరొక సంఘాన్ని నియమించాలని కోరారు.

పునరుద్ధరణ సంఘం చేస్తున్న కృషి తీరును పరిశీలించడానికి ఇటీవల భద్రాచలం సందర్శించివచ్చిన శ్రీ తెన్నేటి విశ్వనాథం పునరుద్ధరణ కృషి శాస్త్రయుక్తంగా జరగడం లేదనే నిర్ణయానికి స్వయంగా పరిశీలించి విడవ వచ్చారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో ఆగమ శాస్త్రంనుంచి అనేక సూత్రాలను ఉల్లేఖించారు.

బాలలకు జాతీయ బహుమతి ప్రదానం

శిశుసంక్షేమ మండలి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28.—వైద్యసాహసాలు ప్రదర్శించిన 16 ఏండ్లలోపు వయస్సు గల బాలలకు భారత శిశు సంక్షేమ మండలి రెండు జాతీయ బహుమతులను ప్రదానం చేస్తుంది. గత ఏడాది ఆగస్టు ఒకటవ తేదీ నుంచి ఈ ఏడాది జూలై 31 వ తేదీల మధ్య సాహసకృత్యాలు, అపూర్వసేవ చేసివుండాలి.

బహుమతులకై దరఖాస్తులను ఆగస్టు 31 వ తేదీలోగా ఈ దిగువ చిరునామాకు పంపాలి.

ఆనరరీ అర్గనైజింగ్ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిశుసంక్షేమ మండలి, హైదరాబాద్ - 16.

"ఆంధ్రప్రదేశ్" మాస ప్రతిక

జులై లో శ్రీ నెహ్రూ సంస్మరణ సంచికగా ప్రచురణ

హైదరాబాద్, జూన్ 28 —"ఆంధ్రప్రదేశ్" మాసపత్రిక జులై సంచిక శ్రీ నెహ్రూ సంస్మరణ సంచికగా ప్రచురిస్తాయి. స్వర్గీయుడయిన మహా నాయకుని లేఖిని నుంచి వెలువడిన పెక్కు చిరస్మరణీయమయిన వ్యాసాలతో పెక్కు సమాచారాన్ని ఈ సంచికలో సమకూర్చుతాయి. ఈ సంచిక మామూలుగా కంటె, పెట్టింపు పేజీలు కలిగి వుంటుంది. పెక్కు ఫొటోలతో ఆకర్షణీయంగా తయారు చేస్తారు.

ప్రపంచ ప్రముఖులు వ్రాసిన వ్యాసాలు, లేఖలు కూడా ఈ సంచికలో ప్రచురిస్తాయి.

ప్రఖ్యాత జాపనీస్ సినీ నటుడు నోజూరో సదమురాతో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు

హైదరాబాద్ ఆంధ్ర మహిళా సభ కృషి

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రశంస

నర్సింగ్‌హోమ్, మాతా శిశు సంక్షేమం వార్డు, ఆసుపత్రి, ప్రాథమిక పాఠశాలలకు ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 28—ఆంధ్ర మహిళాసభ ఆవరణలో ఒక నర్సింగ్ హోమ్‌కు జయంతి నూరమ్మ మాతా శిశు సంక్షేమ వార్డుకు సర్వాయి అనుపత్రికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం జేశారు.

ప్రఖ్యాత విద్యాక్షేత్ర ఆచార్య మామిడి పూడి వెంకటరంగయ్య "విద్యాపుంజం"కు శంకుస్థాపన చేశారు.

ఇంతకు పూర్వం ఢిల్లీ విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ డాక్టర్ సి. డి. దేశముఖ్ "ఆదర్శ ప్రాథమిక పాఠశాల"కు ప్రారంభోత్సవం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి క్లుప్తమైన ఉపన్యాసంచేస్తూ, స్వల్ప వ్యవధిలో అనేక సంస్థలను నెలకొల్పినందుకు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌ను అభినందించారు.

ఆంధ్ర మహిళా సభ స్థాపించిన వివిధ సంస్థలు విజయవంతం కాగలవనే ఆకాంక్షను ముఖ్యమంత్రి వెలిబుచ్చుతూ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఈ సంస్థకు సహాయం చేస్తుందని హామీ నిచ్చారు.

డాక్టర్ సి. డి. దేశముఖ్ అద్వైత వహిస్తూ ప్రజాస్వామ్యంలో అందరికీ సమాన అవకాశాలు వుండడం ముఖ్యమైన అంశమని. ఈ సందర్భంలో సాంఘిక సంస్థలు వీటిని సరుకూర్చడంలో ప్రధానసాధనాలని అన్నారు.

శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ప్రసంగిస్తూ ఆంధ్ర మహిళా సభ నిర్మించిన భవనాల విలువ దాదాపు పదకొండు లక్షల రూపాయలని, ఈ సొమ్ము ను, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి, ప్రజల విరాళాల నుంచి సేకరించడం జరిగిందని అన్నారు.

శ్రీమతి దుర్గాబాయి హైదరాబాద్ మహిళా సభ కార్యకలాపాలను వివరిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, లక్ష రూపాయల విరాళం యిచ్చిన శ్రీ ధర్మతేజ దంపతులకు, సర్వాయి ట్రస్టు వారికి లండన్ లోని "కోర్కెలపై సమరం" సంస్థకు (శ్రీమతి లాస్కి ద్వారా) అభినందనలు తెలిపారు.

ప్రాథమిక దశలో విద్యాబోధన

పాఠశాలలలో ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలలో విద్యాబోధన మాతృభాషలో లేదా ప్రాంతీయభాషలో వుండాలని విశ్వసించే వారిలో తానొకరినని ఢిల్లీ విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ డాక్టర్ సి. డి. దేశముఖ్ అన్నారు. అదేవిధంగా ఇంగ్లీషు భాషాబోధన ఎంత త్వరగా ప్రారంభించితే అంతమంచిదని తాను విశ్వసిస్తున్నానని. ఎందుచేతనంటే ఇంగ్లీషు భాష "బాహ్యజగతికి ద్వారం" లాంటిదని అన్నారు.

ఆంధ్ర మహిళాసభ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన "ఆదర్శ ప్రాథమిక పాఠశాల"కు ఆయన ప్రారంభోత్సవంచేస్తూ. పిల్లలు ఉన్నత తరగతులకు వెళ్ళడానికి ముందు ఇంగ్లీషు భాషలో సముచితమైన విజ్ఞానాన్ని సంపాదించడం అవసరమని. దీనివల్ల ఉన్నత విద్యాభ్యాసం చేయడం సులభమని. విదేశంలో సాధించిన పురోభివృద్ధిని గురించి తెలుసుకొనడానికి ఇది సహాయకారంగా వుండగలదని అన్నారు.

విద్యారంగంలో ఏదశ అత్యంత ప్రధానమైనదనే విషయంలో వివాదం వున్నదని, అన్నారు, తాను మాత్రం అన్ని దశలు ముఖ్యమనే అభిప్రాయంతో వున్నానని అయితే దీనిలో ప్రాథమిక దశ ప్రధానమైనదని తాను భావిస్తున్నానని శ్రీ దేశముఖ్ అన్నారు.

స్వాతంత్ర్యం సముపార్జించి నప్పటినుంచి విద్యారంగంలో దేశం గణనీయమైన అభివృద్ధిని సాధించలేదని. బాలుర విషయంలో కొంత అభివృద్ధి వున్నప్పటికి బాలికల విద్య విషయంలో సంతృప్తికరమైన అభివృద్ధి లేదని ఆయన అన్నారు.

ప్రాథమిక విద్యాభివృద్ధి విషయంలో ఆంధ్ర మహిళ సభ ప్రారంభించిన పాఠశాలపై ఎంతో బాధ్యత వున్నదని ఆయన అన్నారు.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, జూన్ 27 —శ్రీ సి. బి. వాటల్‌ను రైతు శాఖలో స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు.

శ్రీ వి. బాలన్నను నెలవులనుంచి వచ్చాక హైదరాబాద్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (ల్యాండ్ ఎక్విజిషన్) గా నియమించారు

శ్రీ వి. శ్రీరామ్ భూపాల్‌ను ఏలూరు ఆర్. డి. ఒ. గా నియమించారు

శ్రీ ఘులాం జీలానీని కడపలో ఆర్. డి. ఒ. గానియమించారు.

శ్రీ ఆర్. కె. బాబును మేథమేటిక్స్ లక్చరర్‌గా అనంతపురం గవర్నమెంట్ ఆర్ట్సుకాలేజీకి బదిలీ చేశారు.

శ్రీ వి. సూర్యనారాయణమూర్తిని మేథమేటిక్స్ లెక్చరర్‌గా అనంతపురం యింజనీరింగ్ కాలేజీకి బదిలీచేశారు.

శ్రీ కె. ఎస్ జోసెఫ్‌ను శిక్షణ నుంచి వచ్చిన తరువాత హైదరాబాద్ జిల్లా పరిషత్ డిప్యూటి సెక్రటరీ (విద్య)గా నియమించారు.

కుమారి ఆర్. వి. పద్మావతిదేవిని శిక్షణ నుంచి తిరిగి వచ్చాక హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్‌లో లెక్చరర్‌గా నియమించారు.

శ్రీ జి. సదాశివరెడ్డిని శిక్షణ పూర్తయిన తరువాత మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ కడపలో నియమించారు.

శ్రీ ఎస్. వెంకయ్యను హైదరాబాద్‌లోని మార్కెటింగ్ డైరెక్టర్ కార్యాలయంలో మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే)గా బదిలీ చేశారు

మంచిర్యాలలోని డివిజనల్ పౌరెస్టు ఆఫీసర్ శ్రీ కె. అప్పారావుకు ఈ నెల 30 వ తేదీనుంచి 29 రోజులు సెలవు మంజూరు చేశారు.

సమాచార, పౌర సంబంధాలశాఖ తెలుగు విభాగం ఎడిటర్ శ్రీ వి. గోపాలకృష్ణయ్యకు గత 19 వ తేదీ నుంచి 14 రోజులు సెలవు మంజూరు చేశారు.

కాకినాడ ఆర్. డి. ఒ. శ్రీ వై. పి. బలపతిరావుకు రెండునెలలు సెలవు మంజూరు చేశారు.

మాచెర్లలో ఎస్. ఎస్. ప్రాజెక్టులో మాజీ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీ కె. రాజులింగారెడ్డికి గత అయిదవ తేదీ నుంచి రెండు నెలల సెలవు మంజూరు చేశారు.

డిప్యూటి కలెక్టర్ శ్రీ ఎస్. ఎ. హెచ్. నఖ్వికి మే 27 వ తేదీ నుంచి మరి రెండు మాసాలు సెలవు పొడిగించుకోడానికి అనుమతించారు.

శ్రీ అబ్దుల్ సలాం ఖాన్‌ను సెలక్షన్ గ్రేడ్ పోలీసు సూపరింటెండెంట్‌గా ప్రొమోట్ చేశారు

శ్రీ ఎస్. జనార్దనరావును కర్నూలు జిల్లా ప్రణాళికాధికారిగా నియమించారు.

శ్రీ యు. యు. జి. జానకిరామయ్యను కూర్చు గోదావరికి కె. లక్ష్మీనారాయణను అదిలాబాద్‌కు, ఎస్. ఆర్. శ్రీనివాసన్‌ను నిజామాబాద్‌కు, ఎ. సి. సుబ్బారావును, నల్గొండకు, ఎం. వి. సుబ్రహ్మణ్యం కృష్ణాకు, టి. ప్రకాశరెడ్డి, పశ్చిమగోదావరికి, ఎన్. జిల్లారెడ్డి గుంటూరుకు జిల్లా ప్లానింగ్ ఆఫీసర్లుగా నియమించబడినారు

శ్రీ సి. నరసింహమూర్తిని నెల్లూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌గా బదిలీ చేశారు.

శ్రీ సి. బి. గుప్తను నంద్యాలలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌గా బదిలీ చేశారు.

శ్రీ బి. రామస్వామి నాయుడును నెల్లూరు నుంచి వచ్చాక నూజివీడు ఆర్. డి. ఒ. గా నియమించారు

శ్రీ వి. మదుసూదనరావును జిల్లా రిజిస్ట్రార్‌గా గుంటూరులో నియమించారు.

అస్సాంలో బ్రహ్మపుత్రానది వరదలు

164 గ్రామాలు నీట మునిగినట్లు వార్త

గౌహతి, జూన్ 28 — బ్రహ్మపుత్ర, దాని ఉపనదుల వరదలవల్ల ఉత్తర కామరూప్, దిబ్రూగర్, బోర్జుట్, గోలాఘాట్ సబ్ డివిజన్‌లలో సుమారు 164 గ్రామాలు వరకు మునిగిపోయినవని తెలిసివచ్చింది.

ఈ వరదలవల్ల అనేక మంది ప్రజలు నిరాశ్రయులైనారని, జనము, పశువులు, దెబ్బతిన్నవని కొన్ని చోట్ల రాకపోకలకు అంతరాయ మేర్పడినందువల్ల వరదల కారణంగా సంభవించిన నష్టాన్ని ఇంకా అంచనా వేయడం జరగలేదని ఇక్కడకు చేరిన సమాచారం తెలుపుతున్నది.

గౌహతివద్ద బ్రహ్మపుత్రానది నీటి మట్టం నిన్న ప్రమాద స్థాయికంటె మూడు అడుగుల కంటె హెచ్చుగా వున్నది.

ఉత్తర కామరూప్‌లో ఈ నది నీటిమట్టం ప్రమాద స్థాయికంటే దాదాపు మూడు అడుగులు హెచ్చుగా వున్నది.

ఉత్తర కామరూప్ సబ్ డివిజన్‌లో తఖాపుల్, భవానిపూర్, బెక్‌బారి, నౌగాంగ్, దోగ్రిబారి, రుపాహి తాలూకాలు బాగా దెబ్బతిన్నవి.

కార్బీఆంగ్ సబ్ డివిజన్‌లోని అన్ని నదులు నాగా ఫొంగినందువల్ల ను మారు నూరు గ్రామాలు నీట మునిగినవి.

దిబ్రూగర్ జిల్లాలో బ్రహ్మపుత్రానది వరదలవల్ల టింగ్‌ఖాంగ్, నాగర్ భేలియా గ్రామాలు పూర్తిగా మునిగిపోయినవి.

గోలాఘాట్ సబ్ డివిజన్‌లో 27 గ్రామాలు వరద ప్రవాహంలో కొట్టుకుపోయినవని.

కౌలుదారు నుంచి స్వాధీనం చేసుకొన్న భూమి

ఏడాదిలోగా భూస్వామి స్వంతంగా సేద్యం చేయనిచో కౌలు పునరుద్ధరణకు సూచన

కౌలుదారీ బిల్లుపై రాష్ట్ర ఉభయశాసనసభల సంయుక్త పరిశీలక సంఘం నివేదిక వివరాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 28—

భూకామందు తాను కౌలుదారుని నుంచి స్వాధీనం చేసుకొన్న భూమిని ఏడాదిలోగా స్వంతంగా సేద్యం చేయడం ప్రారంభించకపోయినా, ఆరేండ్ల కాలంలో ఏడాదిపైబడి ఆ భూమిని సేద్యం చేయకుండా పుంచిచేసినా, ఆ భూమిని తిరిగి కౌలుదారుని స్వాధీనం చేయాలని కౌలుదారీ బిల్లుపై ఏర్పాటైన సంయుక్త పరిశీలక బృందం సిఫార్సు చేసింది.

కౌలుదారీ బిల్లుపై ఏర్పాటైన ఉభయ శాసనసభల సంయుక్త పరిశీలక బృందం నివేదికను రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నిన్న అసెంబ్లీకి సమర్పించారు.

తగిన కారణం లేకుండా కౌలుదారుడు ఒక సంవత్సరం కాలం పాటు భూమిని సేద్యం చేయలేకపోయినా. లేక తాను తిరిగి మరొకరికి కౌలుకు ఇచ్చినా కౌలు రద్దుచేయవచ్చునని సంయుక్త పరిశీలక బృందం మరొక సిఫార్సులో పేర్కొన్నది.

అయితే దక్షిణ జిల్లాలో సత్యుద్దైన కౌలుదారుని విషయంలో ఇది వర్తించదు.

భూకామందు స్వంతంగా సేద్యం చేసుకొనడానికై భూమిని కౌలుదారుని నుంచి స్వాధీనం చేసుకొని, ఆ భూమిని విక్రయించి వేసినట్లయితే, కొనుగోలుదారు దానిని స్వంతంగా సేద్యం జేయవలసి వుంటుంది.

దేవాదాయ, ధర్మాదాయ సంస్థలు, విద్యాసంస్థలకు చెందిన భూములు, సహకార వ్యవసాయ సంఘాలు, కౌలుకు తీసుకున్న భూములు, భూమి తనఖా బ్యాంకులతో సహా ఇతర సహకార సంఘాలు అధీనంలో వున్న భూములకు ఈబిల్లు వర్తింప చేయరాదని సంయుక్తపరిశీలక సంఘం సిఫార్సు చేసింది.

కౌలు కాలం పూర్తి అయ్యేలోగా కౌలుదారు మరణించినట్లయితే, అతని కొడుకు గాని, భార్య కాని స్వంతంగా సేద్యంచేసుకొనవలసిన పక్షంలో, కౌలు కొనసాగుతుందని నేడు సంయుక్త పరిశీలక సంఘం సూచించింది.

కౌలుదారుడు సక్రమంగా మట్టా చెల్లిస్తున్న పక్షంలో ఎట్టి సందర్భంలోను అతని కౌలు రద్దు చేయరాదని ఈ పరిశీలక సంఘం తన కమ్యూనిస్టు సభ్యులు సూచించారు.

మొత్తం కుటుంబం ఆత్మహత్య

బెంగుళూరులో విషాదసంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, జూన్ 29— తమ జీవితంలో ఏర్పడిన కష్టపరిస్థితిని తట్టుకోలేక మరొక కుటుంబం బెంగుళూరులో ఆత్మహత్య చేసుకొన్నట్టు తెలిసింది.

బెంగుళూరు మెడికల్ కాలేజీలో అసిస్టెంట్‌గా వుంటున్న శ్రీరామచంద్రారెడ్డి అనే అతను ఒక హోటల్‌లో రూము అద్దెకు తీసుకొని వుంటూ ఒకరాత్రి పాలలో విషం కలిపి తన భార్యకూ, 6 సంవత్సరాలకొడుకునకు, 3 సంవత్సరాల కూతురుకు త్రాగించి తాను త్రాగి చనిపోయినాడని పోలీసులకు రిపోర్టువచ్చింది.

రూము తలుపు రెండుమూడు రోజులై మూసివుండడం చూచి, తెరవగా నాలుగు గ్రాములు బలిఅయి వున్నవట. ఇటీవలనే ఇక కుటుంబం ఈ తీరిగా ఆత్మహత్య చేసుకున్న సంగతి "ఆంధ్రజ్యోతి" పాఠకులకు విదితమే.

మేన్స్‌ఫీల్డ్ టైరులు

ఎక్కువ బ్లో - అవుట్ రక్షణకు

కార్లకు - ట్రక్కులకు - మోటారు సైకిళ్లకు - జీపులకు - బస్సులకు - ఇంకా ఇతరమైన వాటికి.

B3/MRF-21 TG

11 కేంద్రాలలో 151 థియేటర్లు

విజయవాడ మారుతి మహాగమనములు

నిర్మాత సి. సుందరం. దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు

(శ్రీధరిస్ విడుదల)

NVKR

Printed and Published by B. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada. Editor: Nerle Venkateswara Rao.